# అరటిపళ్లగెల




కొనకళ్ల వెంకటరత్నం

"ఏమో - నాకు మాత్రమేమి తెలుసూ?"

అవుటు పేలినట్టు పేలిల్లుమన్నాడు అసిస్టెంటు జీతాల గుమస్తా రామేశం.

అతని చెవిలో అంతరంగికంగా ఏమిటో ఊదు తున్న 'రికార్డు కీపరు' కామేశం అదిరిపడి —

'నీ ఇల్లు బంగారంగానూ - అలా విరుచుకు పడతావేమిట్రా? నీకు తెలుసునేమోనని గుంభ నగా అడిగానంతే — నాకు తెలీదు' అని నింపా దిగా అహోరిస్తే సరిపోలే?" అని దూరదూరంగా తొలగి, టి. ఏ గుమాస్తా కురంగేశ్వరుడి చెవిలో నోరు పెట్టాడీసారి.

వీళ్ళిద్దరి మధ్యా నడుస్తున్న మంత్రాంగమేమా అని అగ్గగ్గలాడుతూ 'పి. ఆర్. గుమాస్తా సూర్యం రామేశం దగ్గరకి వచ్చి.' ఏమిటి ఆరాలడుగు తున్నాడు వాడూ...ఆ కాముడు అని రహస్య సమాలోచనలోకి దిగాడు.

"బిల్డింగులసీటు ఎవరికివ్వబోతున్నారో కావాలిట వాడికి" అని బైటపెట్టాడు రామేశం. అంతటితో ఆగక —

"బద్మాష్ - బిల్డింగుల సీట్లో వేయించుకుందుకు వారంరోజులనించీ మేనేజర్ని కాకాపడుతున్నాడు వీడు - వీడికి తెలియాల్నా మనకు తెలియాల్నా ఆ చిదంబర రహస్యం?" 'ఎవర్ని వేస్తారుటా?" అని నంగనాచి తుంగబుర్రలా నన్నడుగుతాడా వీడు? ... విన్నటికి విన్న ... మేనేజరుగారింటి చుట్టూ సీమకుక్కలా...అలంగం తిరుగుతున్నాడు వీడు!"

'ఒరేయ్! కోపం తెచ్చుకోనంటే నిన్నొక ప్రశ్న వెయ్యనా?" గమ్మున ఊరుకున్నాడు సూర్యం.

"వెయ్"

"వాడు బిల్డింగుల సీట్లో వేయించుకుందుకు మేనేజర్ని పట్టుకొని తోటామాలీస్ చేస్తున్నాడని నీకెలా తెలుసురా? .. 'విన్నటికి విన్న' అంటు న్నావు గదా - ఏ రోజు సమాచారం ఆ రోజు నీ కెక్కడ్డించీ వస్తోంది? నువ్వూ వాడూ మేనేజరింటి దగ్గిర క్లాష్ అవుతున్నారా ఏరా?" డిటెక్టివ్‌లా మొహం పెట్టాడు సూర్యం.

'పోరా - నువ్వు మహా చెప్పవచ్చావు - ఈ 'కూ రో నువ్వు లేనట్టు!"

"అలా వొప్పేసుకున్నావు - బావుంది - ఒరే రాముడూ! కాముడూ, నువ్వూ, నేను ఏమిట్రా, ఆఫీసులో సహమంది ప్రయత్నిస్తున్నాం ఆ సీటు'కి - అవునా? ఇక పోతే, కాముడు ఉండబట్టలేక దేభ్యంలా విన్నడగబోయాడు-దానికి నువ్వుదులప రించడం దేనికిటా?"

నవ్వేశాడు రామేశం రాజీ ధోరణిలో.

"అయితే - ఒరే ఈ మేనేజరు ఎటూ తేల డేమిటి ఖర్మ? - ఎవరి కిచ్చేట్టు ఆ 'సీటు'?' రామేశం సూర్యాన్ని మోగించబోయ్యాడు పొర పాట్న.

"ఆఁ కుక్కబుద్ధి! - చూశావా? అప్పుడే నా దగర ఊలలు తీదామని చూస్తున్నావు నువ్వు! పడియ క్రింద నీ దగ్గర కూపీలు తియ్యాలని చూచాడు కామిగాడు...అంతే తేడా"

"అబ్బ చంపకురా నాయనా! ఎక్కడుందం టావు కీలకం?"

'అబ్బాయీ నాకీ ముసుగులో గుద్దులాట సుత రామూ వొంటికి పడదు. ఓ రహస్యం చెప్పనా? నేను మేనేజర్ చెయ్యి తడిచేదామని కూడా చూశా. కొరుకు పడలేదు."

"భంపేశావ్ ... ఇహనేముంది? వేలం పాట మొదలయిందన్నమాట!"

'ఒరేయ్ దేనికైనా డిమాండు తోపాటు ధరా పెరుగుతుందనుకో'

'గార్డురూం లో 'సెన్ట్రీ' పదకొండు గంటలు కొట్టాడు.

'డి. పి. వో మేనేజరు ఆఫీసుకో' అడుగు పెట్టిన అలికిడయి, గుమస్తాలంతా బాతాఖానీ కట్టి పెట్టి బిలబిల లాడుతూ మేనేజరుగారి గదిలో గుమి కూడారు. జిల్లా పోలీసు ఆఫీసుకి డి. పి. వో అని ముద్దు పేరు.

డ్రాయరు తాళంతీసి అటెండెన్సు రిజిష్టరు టేబుల్ మీద ఎడేశారు మేనేజరుగారు. ఒక్కొక్కరు మేనేజర్‌కి విష్‌చేసి రిజిష్టరులో పొడి సంతక మొకటి పారేసి తమతమ సీట్లలోకి పోతున్నారు వరసగా.

మేనేజరుగారు కోటుతీసి కుర్చీవెనక్కి తగిలించి, కిళ్ళీ నమలడం ముగించి గుమస్తాల గుడ్‌మార్నింగ్ లన్నీ ఒక చిన్న తలపంకింపుతో స్వీకరిస్తూ తాళం చెవి మొనతో పళ్ళల్లో ఇరుక్కున్న పక్కపలుకుల్ని కెక్కిరించుకొంటూ రిలాక్స యినారు.

డి. పి. వో మేనేజర్ శరభశార్దూలం గారిది భారీ విగ్రహం. వారు గుమస్తాగిరీనించీ అక్కౌం టెంటు హోదాకి ఎగబ్రాకిందాకా పంచెకట్టు మీదనే ఉండేవారు. మేనేజరుగా ప్రమోషనయిం తరవాత, జిల్లా సూపర్నెంటు దొరగారిని ప్రతి నిత్యమూ కలవసూ కొయితాల 'డిస్పోజల్' కని ఆయనతో అసపా దడపా సంప్రదింపులు జరపనూ అవసరం కావడంతో, కాస్త టిప్‌టాప్ గా ఉండా లనిపించి, పంచెకట్టువొదిలి పాంటూ' బుష్‌కోటూ వెయ్యడం సాగించారు.

అందర్నీ కాదుగాని కొందర్ని చూస్తేమటుకు పొడుగూ వెడల్పూ చుట్టుకొలతల దృష్ట్యా ఇలాంటి ఆసామీలకి సూటూబూటూ నప్పదు అని రూఢిగా అనిపిస్తుంది. మేనేజర్ శరభశార్దూలంగారు కేవలం అలాంటి నమూనా క్రింద చటుక్కున లెక్క కొచ్చేస్తారు... ఈ పెద్దమనిషి కప్పులగుండీలు పెట్టుకుని, పొడుగు చేతుల చొక్కా తొడుక్కుని, మల్లు పంచె కట్టుకొని అకు చెప్పులేసుకుంటే ఎంత హుందాగాఉండునో అనిపిస్తుంది కూడా.

మేనేజరుగారి పెదిమలమీద చిరునవ్వు మొలవను అవసరమైనప్పుడు ఎక్కడనుంచో వచ్చి అతుక్కుంటుంది! అందునా ... కిళ్ళీవేసుకున్న కానేపటిదాకా చిర్నవ్వు ఆయన పెదిమలచుట్టూ కొంతవ్వాళ్ళు పూస్తూనే వుంటుంది. కిళ్ళీ నములుతూ ఆఫీసులో అడుగుపెట్టనూ, కుర్చీలో ఆసీనులవుతూనే చిరునవ్వులు వొలకబొయ్యటమూ. ఇవీ వారి అలవాటు. అంచాత, ఆయన చిరునవ్వుల్ని ఆధారం చేసుకుని ఆవేళ ఆయన ఏ 'మూడ్'లో ఉన్నాడయ్యేదీ నిర్ణయించుకుందుకు లేదు.

అసలు లోపల చిరచిరగా వున్నప్పుడు సాయిలా పాయిలాగా మాటలతో వ్యంగ్యాలు గుప్పించటమూ, ఖుషీగా వున్నప్పుడు కోపతాపాలు నటించటమూ, ఈ అలవాట్లు మొట్టమొదటినించీ వొంటబట్టించుకున్నారు మేనేజరుగారు. తద్వారా తనలో బయలుదేరిన ఆలోచనా స్రవంతి ఏ దిశగా ప్రవహిస్తున్నదో ఎవరికీ అంతుబట్టని అయోమయ స్థితిని అయినా ఇట్టే కలిగించుకోగలడు

మొదటినించీ, ప్రొద్దున్న కుర్చీలో కూలబడింది లగాయతూ, రాత్రి కచ్చేరీ తలుపులు మూసే వరకూ అలాగే ఉట్టిలో పెట్టిన ఊరగాయ జాడీలా, ఉలుకూ పలుకూ కదలకుండా మెదలకుండా కాగితాలు గిలుక్కుంటూ కాలక్షేపం చేస్తూ వచ్చిన ఫలితమేమో. కలం పోటీ — కాయకష్టంలేక.. మేనేజరుగారి శరీరం బొండుబారి పోయింది మొహం కండలుబ్బి ఎప్పుడు చూసినా మేనేజరుగారి బుగ్గన కిళ్ళీ ఉబ్బినట్టే ఉంటుంది.

మేనేజరు శరభశార్దూలంగారు మనసులో వున్నది పైకి చెప్పరు. చెప్పిన ప్రకారం చేసిన పాపాన పోరు. కచ్చేరీలో రకరకాల మనస్తత్వం కల గుమాస్తాలని కూడగట్టుకు రావడంలో అందరిలోనూ ఉండుకున్న దుర్గుణాలని అంతకు కొంత అంతర్గతంగా జీర్ణించుకోక తప్పలేదాయనకి. అంచేత, వాచా, కర్మణా, మనసా, పొందికలేని నడక సార్థకమయింది వారికి.

యస్ పి అన్నది జిల్లా పోలీసు సూపరింటెండెంటుకి సంగ్రహ నామధేయం.

తెల్లదొరల హయాం అంతరించినా సూపరింటెండెంటుకి సూపరింటెండెంటు దొర అన్న పిలుపు వ్యవహారంలో అట్టే వుండిపోయింది.

యస్. పి' దొరవారు సాధారణంగా 'క్యాంపు'ల్లో ఉంటారు. హెడ్‌క్వార్టర్సులో ఉన్నప్పుడయినా యస్. పి బంగళా వొదిలి ఏ 'ఆఫీసర్స్ క్లబ్'కో మినహా, కచ్చేరికి ప్రతిరోజూ రావాలనిలేదు. ఎక్కడవున్నా, ఏరోజుకారోజు ఆఫీసు కాయితాలు సంతకాలకనీ, ఆర్డర్లకనీ తాళాలు వేసిన లెదర్‌బ్యాగుల్లో 'టపాల్' ఆళ్ల ద్వారా వచ్చేస్తుంటాయి ఆయన దగరికి.

'డి పి వో'కి వచ్చినప్పుడుమాత్రం యస్ పి కని ప్రత్యేకించి ఒక ఆఫీసుగది ఉంటుంది అందులో ఒక మెత్తని ఫేముకుర్చీ దానిమీద స్పాంజి రబ్బరుసీటూ. టేబిలుమీద వెల్వెట్ క్లాతూ దానిమీద 'యాష్‌ట్రే' ఒక పిన్‌కుషన్ ఒక 'ఇన్క్‌స్టాండూ' ఒక తెల్లకాగితాల ప్యాడ్డూ రెడీగా వుంటాయి.

ఏమాటకామాటే చెప్పుకోవాలి. మేనేజరు శరభశార్దూలంగారికి ఆఫీసు'లో ప్రతిసీటూ క్షుణ్ణంగా తెలుసును. కాయితాలమీద ఏ గుమాస్తా ఎక్కడ మెలిక వేస్తాడో ఆయనకి [illegible].

ఆయన గుమాస్తాల నెవరినీ యస్. పి.' దరిదాపులకు వెళ్ళనివ్వడు. అది చాలా ప్రమాదంతో కూడుకున్న వ్యవహారమని ఆయన ఉద్దేశం. కాయితాల కమామీషు ఏమి వచ్చినా, దొరగారు మేనేజర్ని పిలవనంపుతారు. లేదా బంగళానించి 'ఫోన్' చేస్తారు. ఏమయినా జరుగురుగా 'ఆర్డర్లు' వేయించవలసివస్తే. స్వయంగా మేనేజరుగారే 'ప్యాడ్' చంకబెట్టుకొని, గవర్నమెంటుజీపు మీద దొరబంగళాకి వెళ్ళివస్తూవుంటారు.

అంచేత యస్. పి. కి ఆఫీసంటే మేనేజరూ. మేనేజరంటే ఆఫీసూను.

కాగితాలమీద ఏ క్వెరీ వేసినా 'మేనేజర్!' అని సంబోధిస్తాడు యస్. పి.' సమాధానం అవసరమైతే గుమాస్తా నడిగి మేనేజరుగారు వ్రాయాలిసిందే. కాగితాలమీద దయులాగంతా యస్. పి'కి మేనేజరుకి మధ్య నడుస్తుంది.

ఆ కాగితాలు నలుపుచేసేది గుమాస్తాలనీ, ఒక్కొక్క [illegible]కి ఒక్కొక్క గుమాస్తా కేటాయింపుగా ఉంటాడని దొరగారంతగా పట్టించుకోరు. సర్వసాధారణంగా కాగితమ్మీద మేనేజరు పొడి సంతకమున్నదా లేదా అన్న కొండగుర్తుమీద 'యస్ పి.' దొరగారు సంతకాలు బరికేస్తుంటారు

ఆఫీసులో అంతగా చొరవలేని మేనేజరయితే గుమాస్తాలని దొరగారికి వొదిలి తను ఉత్సవ విగ్రహంలా ఉండిపోతాడు వెనక్కాల. అప్పుడు ఏగుమాస్తా ఘటికుడో ఏగుమాస్తా అసమర్థుడో దొరగారికి స్వయానా తెలిసిపోయి గుమాస్తాల పలుకుబడి పెరిగిపోతుంది

మేనేజరు శరభశార్దూలంగారు అలాటి పరిస్థితికి ఏ డి. పి. వో లోనూ ఎన్నడూ తలవొగ్గలేదు ఏ కాగితమైనా సరే దాని అంతర్యం మెదడుకి పట్టించుకోందే దానిని దొరగారి టేబిలు మీదికి పోనివ్వరాయన.

ఈ పద్ధతిలో గుమాస్తాలకీ హాయిగా వుంది. మాటిమాటికీ దొరగారిముందు నిలబడాలిసిన బెడద తప్పిపోయింది దొరగారి ముందుకి వెళ్ళటమంటే గుమాస్తాలకి ఆపరేషన్ టేబిల్‌మీద కెక్కుతున్నట్టే

క్రితం మేనేజరు వెంకటాద్రి అని ఒకాయన వుండేవారు.

ఆయన బోళాబోళీ మనిషి ఆయనకి కాయితాలంటే కాయితాలే. ఏ కాయిత మెంత బరువుంటుందో పట్టించుకునేవాడు కాదు.

ఆయన్ని అసలు మేనేజరుకింద ఎవరూ లెక్కవేసుకోనేలేదు.

అంతేమరి సూటిగా కాగితాన్ని నడపడానికి సామర్థ్యమూ చట్టుబండలూ ప్రజ్ఞా పాటవమూ. ఏమి కావాలి? నిజాయితీగా ఎవరికెంత న్యాయం జరగాల్నో అంతా జరగనివ్వి తను నిమిత్తమాత్రంగా ఉండిపోటానికి గుడ్డిముండ చాలు బ్రహ్మని తిమ్మిని చేస్తే పందిని నందికింద [illegible]

# చలోక్తులు

ద్వితీయ ప్రపంచ సంగ్రామం జరిగే కాలంలో చర్చిల్, రూజ్‌వెల్టు స్టాలిన్ ముగురూ చర్చలకోసం యాల్టా చేరారు. చర్చిల్ పెద్ద చుట్ట వెలిగించుకొని "నాకు రాత్రి ఒక మంచి కల వచ్చింది. కలలో దేవుడు కనపడి 'నిన్ను ప్రపంచానికి ప్రధాన మంత్రిని చేస్తాను అని అన్నాడు" అంటూ ఏకరువు పెట్టాడు

వెంటనే రూజ్‌వెల్టు అందుకున్నాడు: "నేను చెప్పడానికి మరచేపోయాను. నాకూ రాత్రి కలలో దేవుడు కనపడి మాట్లాడేడు. 'నిన్ను ప్రపంచానికి అధ్యక్షుణ్ణి చేస్తా' నన్నాడు' అని చెప్పాడు.

ఇద్దరూ స్టాలిన్‌వంక ముసిముసి నవ్వులు నవ్వుతూ చూశారు. నీకు దేవుడెవడురా అన్నట్లుంది వాళ్ళ నవ్వు.

స్టాలిన్ తాపీగా పైపు నోట్లోనుంచి తీసి "అవును నిన్నరాత్రి (నేను) మీ కలలోకి వచ్చి ఆ విధంగా చెప్పిన ... నాకు జ్ఞాపకం లేదే?" అన్నాడు

* * *

హిట్లర్ సైన్యం రష్యామీద యుద్ధం చేసే కాలంలో ఒకసారి హిట్లర్ తన సైన్యాలను ఉత్సాహపరుస్తూ ఒక సిపాయి దగ్గరకుపోయి "సోవియట్ బాంబు నీమీదపడినప్పుడు నీవు ఏమనుకుంటావ్?" అని అడిగాడు. దీనికా సైనికుడు ఒకేమని సమాధానం చెబుతూ "నా ప్రక్కన మీరుండాలనుకుంటాను" అని అన్నాడు

* * *

రోసిలిన్ అనే ఆయన ఒకప్పుడు ఇటలీలో ప్రముఖుడు ఆయన శిలా విగ్రహాన్నొక దానిని ఒక మిద్దెమీద ప్రతిష్ఠించాలని ఆయన మిత్రులందరూ అనుకొన్నారు. ఆయన దగ్గరికి వచ్చి ఆ మాట చెప్పారు: "విగ్రహానికి ఎంత ఖర్చు అవుతుంది?" అని రోసలిన్ ప్రశ్నించారు. "యాభై లక్ష ఫ్రాంకులు అవుతాయ"ని వారు చెప్పారు.

"అయితే 50 వేల ఫ్రాంకులిస్తే నేనే ఆ మిద్దె ఎక్కి నిలబడతా" నన్నారు రోసలిన్.

మెటీరో పెడితే, తలలు మార్చి తలలు అతికిస్తే తిన్నగా పొయ్యే కాగితాన్ని పెడిగాతిప్పితే... ఎప్పుడూ తెలివి తేటలు బైటపడేది.

ఓ రకంగా మంచి తన మన్నది బాతగాని ...నికి పర్యాయ పదమే కదా

ఒకసారిగా పుడు పోలీ లేవట్లూ ఆఫీసు' గుమాస్తాలతో మాట్లాడగూడదు అని అక్ష ప్టారు మేనేజరు వెంకటాద్రిగారు... ఏదో కొంత హంగామా చేదా పని - ఇదీ మాటాగే అను కొని పార్టీలు గుమస్తాల ఇళ్ళ దగ్గర హాజరై ఖుద్దుగ పని జరుపుకొని చక్కాబోతున్నారు.

ఆయన హయాంలో, కంట్రాక్టరు వీరభద్రుడు బిల్డింగుల' గుమస్తా పున్నయ్య పంతుల్ని కలుసు కుని వ్యవహారాలు ఫైసలు చేసుకొంటూ వచ్చాడు

జిల్లాలో ఎన్నో పోలీస్ స్టేషన్లున్నాయి. సబిస్ పెక్టర్ల క్వార్టర్సున్నాయి. వీటన్నిటికీ మరామత్తు లకసి. వెల్లలకసి. గచ్చులకసి. పెంకుమార్పిడి కసి అది పడిగొట్టి ఇది కట్టించాలసి. ఏవో పనులు ఏటా నిరంహించాల్సి వస్తుంటుంది. అవన్నీ ఏదో వొక కంట్రాక్టరు ద్వారా నిర్వ హించబోవాలి, యస్ పి ఆ కార్యాకలాపాలూ ఆ పిత్తాసుంపులూ. అవన్నీ బిల్డింగుల గుమస్తా చేతిలో వుంటాయి అంచేత అది ముఖ్యమైనసీటు.

అందులో పని చేస్తున్న పున్నయ్య పంతులికి ఇటీవల ప్రమోషన్ మీద ఉత్తర విశాఖ జిల్లాకి బదిలీ అయింది. అంచాత ఆ సీటు' ప్రస్తుతం ఖాళీ

అందులో ఆఫీసు గుమస్తా నెవరిని వెయ్యాలీ అన్నది వెలుగుతోంది కచేరిలో.

కంట్రాక్టరు వీరభద్రుడికి కిదొక విషమ సమస్య అయింది అతను మూడు నాలుగు సర్కిల్స్' లో పేరున్న కంట్రాక్టరు.

ఇన్నాళ్ళూ మేనేజరొక బుద్ధావతారం కాబట్టి 'సిన్ సర్ప్లు గుమాస్తాని పట్టుకుని వ్యవహారంనెట్టు కొంటూ వచ్చాడు

- ఇప్పుడు అతని గుప్పిట్లో వ్యవహారమే. ఎటొచ్చి ఈ పోలీసు డిపార్టుమెంటు మీద కొంత చిల్లర పొగుచేసుకుంటాడు వీరభద్రుడు.

ఈ కొత్త మేనేజరు అఖండుడల్లే వున్నాడు వస్తూనే గుమాస్తా లందరి తోకలూ కోసిపారేసి కట్టగట్టి తన టేబుల్' మీదుకూర్చున్నాడు. పైళ్ళ' న్నిటి మీదా తాయం కలంపోటు బలీయంగాపున్న దని వినికిడి.

యాంత్రాంగం ఓరికి ఈయ నెంతంటే అంతా అని పుకారు రేగుతున్నప్పుడే. ఆ పుకార్లు రేకెత్తించిందీ, ఎటువంటిలమీద ప్రచారంలో పెట్టిందీ ఈ మేనేజరే నన్న చిదంబర రహస్యం కంట్రాక్టరు వీరభద్రుడికి కింకా తెలియదు.

అట్లాంటి పుకార్లు ఒక్కొక్క ఉద్యోగస్తుడికి లేని ప్రాముఖ్యాన్ని కలిపిస్తాయి మొదట్లో. ఆ తర వాత అతగాడు నిజంగానే ప్రముఖుడై వక్కావూడు తుంటాడు. చక్రం తిప్పే కొందరు ప్రబుద్ధుల చేతులలో రాణించే ఎత్తుగడలిలానే ఉంటాయి

బిల్డింగుల సీట్లో కొత్త గుమాస్తా నెవర్ని వియ్యలేదింకా. ఆ నియామకం మేనేజరు చేతిలో వుంది. అయన ఎవర్ని ఆ 'సీటు లో వెయ్యవల సిందని ఇచ్చిస్తే, ఆ పోస్టింగు మీద 'యస్.పి.' ఆమోద ముద్ర లాంఛనప్రాయంగా పడిపోతుం దంతే. అదీ జరిగే తంతు.

ఆ నిర్ణయం మేనేజరు చటుక్కున చెయ్యడు. నాలుగు రోజులు జాప్యంచేస్తే ఏ గుమాస్తా ఆ సీటు కోసం అగ్గగలాడుతున్నాడో, ఆ సీటు కోసం ఏ గుమాస్తా ఎందాకా పెడతాడో తెలిసి పోతుంది అందాకా ఓపిగ్గా ఎవరికీ హామీ ఇవ్వ కుండా, ఎవరినీ చిన్నబుచ్చకుండా, ఉబ్బు ప్రియాలు పలుకుతూ కాలక్షేపం చేస్తున్నాడు.


గుమాస్తాలు ఒకరికి తెలియకుండా ఒకరు మేనే జర్ని ఇంటిదగ్గర చాటునా మాటునా కలుసుకొని ఆయన్ని మంచిచేసుకొని, ఎలాగైనా ఆ 'సీట్లో' వేయించుకోవాలని వొట్టిచేతులతో కొందరూ గట్టి

ఎక్కడున్నాపే గొంగళి అంటే వేసినచోటునే' అనే మనస్తత్వం ఉడుదుడుకులకి తట్టుకోలేని పుటం.

వి యా ప్యాసయాడు, చిన్న వయస్సయినా అప్పుడే కళ్ళజోడు పెట్టాడు గొప్ప... వాయ బూజంటిందా మొటిమలు - తలవంచుకొని గంగి గోవులా నడుస్తాడు.

ఆఫీసులో ఏదయినా విశేషం జరిగిందంటే వెలుగురూ మూగి అగుబ్బుగా చెప్పుకొంటారు. అతగాడు మాత్రం నాకెందుకూ!' అన్నట్లు పక్కకి వైదొలగి పోతాడు.

పట్టి మేధకుడు. కళ్ళెండగానే కాటుక పెట్టు కున్నవాళ్ళని చూచయినా నేర్చుకోలేని బుద్ధావ తారం! తెల్లనివన్నీ పాలూ, నల్లనివన్నీ నీళ్ళూ అనేసుకుని కళ్లు మూసుకుని త్రాగేసి త్రేపుమని




చేతులతో కొందరూ యథాశక్తిని తంటాలు పడు తున్నారు.

ఆయన చూదాం' అనడం మినహా ఎవరికీ ఎలాంటి పేరాశలూ కనిపించిన పాపాన పోలేదు. ఎప్పుడు ఏ సీటు' కావాల్నంటే ఆ సీటు' వేయించుకునేనేర్పూ చాకచక్యమూ కలవాడని పేరు రాయప్పకి. అతగాడికీ అది అందని ద్రాక్షపండే అయిందీసారి

ఒకనాడు గప్‌చిప్పుగా బంగళాకి వెళ్ళి ఆర్డరు' వేయించుకొచ్చాడు మేనేజరు.

ఎస్టాబ్లిష్‌మెంటు గుమాస్తా సీటు చుట్టూ దిల దిలలాడుతూ మూగారంతా

వెంకటనరసయ్యని వేశారు బిల్డింగుల సీట్లో. వెంకటనరసయ్య ఆ సీటు కావాలని ఈ సీటు కావాలనీ ఎగబడేరకం కాదు.

రానివాణ్ణి పిలవ వేడుక

అందరినీ ఆశ్చర్యంలో ముంచిన పోస్టింగది

వెంకటనరసయ్య సౌమ్యమూర్తి నిరడం బరంగానే డ్రెస్ చేసుకుంటాడు. కాయితాలు లెక్కోంటూ గడపడం మినహా ఏ బాతాఖానీ లోనూ తలదూర్చడు. ఇంటికాయ సొంటికొమ్ము ఏ సీటో నేస్తే ఆ సీట్లో పని కుదురుగా చేసు కుని తన పని తాను చేసుకుపోయ్యే తరహా. త్రేపుతాడు.

చిప్పలాంటి మనిషి! అతని సీట్లో కాగితాల మీద కనిపించుకొని అతని పక్క సీట్లో గుమా స్తాలే నాలుగు రాళ్లు దండుకుంటారు. అంత సత్యకాలపు మనిషి!

'మనమంటే ఏదో జట్టు విరబోసుకొని బిల్డింగులసీటు నాక్కావాలంటే నాక్కావాలంటే ఎగబడి పోటాపోటీలు పడి నలుగురి నోళ్ళలోనూ పడ్డాము కాని, వాడు చూడు. వానముచ్చులా మూడోకంటివాడికి తెలీకుండా, ఎంత పగడ్బందీగా, మేనేజర్ని పట్టుకాడోను ' అని గుసగుసలు రేగినై వెంకటనరసయ్య మీద.

అసిస్టెంటు జీతాల గుమాస్తా రామేశం అతని మొహమ్మీదె గుండెబాదుకొని, 'విందుకుందా తొణకదురా నాయనా...మేమూ...బాగుడు పిట్ట లం " అని రిమార్కు చేశాడు.

రికార్డు కీపరు' కామేశం చొక్కాకాలరు సవ రించుకుని, "కంచు మ్రోగినట్లు కనకంబు మ్రోగునా. ." అని వేమన పద్యం పహించల్లించి. కిసుక్కునవ్వి చక్కా పూడుకున్నాడు.

'స్టోరు గుమస్తా' సోమసుందరం హాటా హుటిని వచ్చి వెంకటనరసయ్య చేతిలో నోరు పట్టి 'కంగ్రాట్స్ మిస్టర్ వెంకూ" అని చటి

క్కిన తప్పుకున్నాడు.

"దేవికీ!?" అని తెల్ల మొహం పెట్టాడు వెంకట నరసయ్య.

పి. డి గుమస్తా చిదంబరం. "మన గురుడు ఏకాశ మందున్నాడురా 'బ్రదర్'" అని వెంకట నరసయ్యని వెన్ను చరిచాడు పవిగట్టుకుని.

"మెట్టుకి కోటలో పాగా వేశావురా పెధ వన్నా," అని క్యాంపు గుమాస్తా కాలభైరవుడు. సైకిలాపి, జబ్బపట్టుకుని నిలేసి మరి అభినం దించాడు.

ఆ సీట్లో తను వెలగబెట్టబొయ్యేదేమీ ఉండ దని తెలిసినా, ముందస్తిగా వీళ్ళందరి ముక్కు విరుపులికీ, మూతి ముడుపులికీ, ఎద్దేవాలకీ, ఏడుపు లకి గురికాక తప్పలేదు వెంకటనరసయ్యకి.

అక్కడికీ, "మేనేజరు నన్ని సీట్లో వేస్తాడని కలలో అయినా అనుకోలేదురా నాయనా," అని ఒకడికీ, "ప్రమాణంచేసి చెబుతున్నా నాకీ సీటు' కావాలని...అమాటకొస్తే ఏ సీటు కావాలనిగానీ ఇంతవరకూ మేనేజర్ని ఎన్నడూ. కలిసి ఎర గనురా బాబూ" అని ఇబ్బందిగా సమాధానాలు చెప్పుకోంటోనే పోతున్నాడు తోటి గుమాస్తాలకి.

తీవ్రంగా ఆలోచించి చూడగా, వీళ్ళందరినీ ఏడిపించడానికే బిల్డింగుల సీటు తనకి కట్టబెట్టి నిట్టున్నాడు మేనేజర్. అంతకన్న తన అర్హత లేమో అతనికర్థంకాలేదు. ఈ దుగ్ధకొద్దీ వీళ్ళంతా రేపటినించీ తనని రాచిరంపాన పెడతారేమో గోల! లేనిపోని అధిక్యత అంటగట్టాడు తనకీ మూపేణా!

అంత బొత్తిగా ధనదాహంలేని అసామిని పట్టుకుని ఇంత సారవంతమైన 'బిల్డింగుల సీట్లో వేయించాడంటు. మేనేజర్‌సాబ్ ఎంత నిజాయితీ గల పెద్దమనిషో అనిపించింది కొందరికి.

"ఓరీ ఓ బయ్యల్లారా ... ఇందులోవున్న అంతర్యమిదీ" అని కుండ బద్దలుగొట్టాడు పి.ఆర్ గుమాస్తా సూర్యం...

ఆ సీట్లో నాలాంటి వాణ్ణీ రాయప్పలాంటి వాణ్ణీ వేస్తే మేనేజరు చిద్విలాసాలు సాగుతాయ్యట్రా! నాలుగురోజుల్లో మువ్వెంతంటే మువ్వెంత అనేదాకా వ్యవహారం ముదిరి...రచ్చ కెక్కి...దొరగారి ముందుపడి హుమ్మీ తుమ్మీ తేల్చే య్యమూ తిరకాసు వస్తే? వెంకట నరసయ్యంటే చేతులు నలుపుకుంటూ ఎలా ఆఫీసునోట్ పెట్ట మంటే అలా పెడతాడు. వాణ్ణి తెరముందుకునెట్టి వెనకాతల ఎన్ని తోలుబొమ్మలాటలయినా ఆడ వచ్చును గదరా మేనేజరు -లించాత వెంకణ్ణి ఈ అదృష్టం వెనకపాట్నవచ్చి కావిలించుకుంది! అని అర్థం చెప్పాడు.

అప్పటికిగాని ఆ పోస్టింగులో వున్న కీలకం అవగాహన కాలేదెవరికీ.

రేగిన దుమ్ము అణిగిన తరవాత గుమాస్తాలింక నివరిసీట్లో వాళ్ళు కూలబడ్డారు.

మేనేజరు ముందెవరూ కిక్కురుమనలేదు; అ దమ్ము లెవరికీ లేవు.

వెంకటనరసయ్య ఛార్జీ వప్పజెప్పుకుని బిల్డిం గుల సీట్లోకూ చున్నాడు.

'పార్టీ లెవరూ అతని దగ్గరికి రారు. రాబట్టే కార్యక్రమాలకి అతను దిగడు. అది అతని ఇంటా వంటా లేదు.

కంట్రాక్టరు వీరభద్రుడు మేనేజర్ని పట్టు కున్నాడు.

మేనేజరుగారు ఇంటిదగ్గర 'ఫైళ్ళు' చూసుకుం టున్నారు.

స్ప్రింగ్‌డోరు తెరుచుకుని కంట్రాక్టర్ వీర భద్రుడు లోపలకొచ్చాడు.

వీరభద్రుడు నల్లగా కొరివల్లే ఉంటాడు. ఆఫీ సర్లని తరుచు దర్శనం చేసుకునే అలవాటున్న మూలాన గెడ్డం మాయనివ్వడు; భుజంమీద బిళ్ళ మడతకండువా నలగనివ్వడు. వేలికి కనపువ్వ రాగప్పొడి వేసిన ఉంగరం...కంటో సన్నని జీర ...మనుషుల్నిబట్టి మారాలిసిన అవసరాన్ని జీర్ణిం చుకొన్న ముఖకవళిక... ఒకళ్ళని నొప్పించడు తానొవ్వడు.

వీరభద్రుడు లోపలికి రాగానే మేనేజరు గారి మొహం వికసించింది, టర్కీటువాలుతో వొళ్ళంతా కప్పుకొని, "కూచోండి" అన్నాడు మేనేజరు. వీర భద్రుడు గొడుగు గుమ్మంవార ఆనించి బెంచీ' మీద కూచున్నాడు. 'ఆళీ' అని పిలిచారు మేనే జరుగారు. డ్యూటీమీద వున్న మడతటోపీ జవాన్లని "ఆళీ" లంటారు పోలీసు డిపార్టుమెంటులో. ఆళీ రజాక్ హాజరుగా నిలబడ్డాడు.

"చూస్తావేమిటోయ్... వొచ్చింది కంట్రాక్టరు వీరభద్రుడుగారు." అని ప్రీతిగా నవ్వారు మేనే జరుగారు.

ఆ సూచన అందుకొని కాఫీ తీసుకొచ్చేందుకు లోపలికి వెళ్ళిపోయాడు ఆళీ.

లాల్చీ జేబులోనించీ తెల్లని కవరొకటి పైకి తీశాడు కంట్రాక్టరువీరభద్రుడు. కవరయితేతెల్లగా బోడిగా వుంది. కాని, అందులోనుంచీ రంగురం గుల 'కరెన్సీ నోట్ల ఛాయలేవో పైకుబికి ఎక్కడ లేని కళ వచ్చింది దానికి - లక్ష్మీ కళ!

దాన్ని సుతారంగా టేబిల్‌మీద ఉంచేసి ఇష్టా గోష్టికి ఉపక్రమించాడు వీరభద్రుడు. ఆ కవరు మీద మేనేజరుగారు చదువుతున్న దినపత్రిక తాలూకు చివరిపేజీ. పిల్లడికోమీద రెక్కవాల్చే తల్లికోడిలా అలా అలా వాలిపోయింది.

'ఆళీ' ఇద్దరికీ పొగలుకక్కే కాఫీ తెచ్చాడు 'సిప్ చేస్తూ చాలాసేపు మాట్లాడుకున్నారు,

చింతలపూడి లైన్సు. 'డిస్‌మాన్‌టిల్' చేసి కొత్తగా 'టైపు డిజైనులో క్వార్టర్సు కట్టిం పించాలి. ఆ టెండరు కంట్రాక్టరు వీరభద్రుడు పేరనే ఖాయమయింది ముందే టెండరు ఏ అంకెకి దిగువ ఉండాల్నో మేనేజరు వప్పించాడు. వర్కు పూర్తి అయిపోయిందికూడా. లాభసాటి బేరం!

## ఎదురు చూస్తున్నా

### భవిత

పెరుగుతున్న సమాజంలో
తరుగుతున్న వ్యక్తిత్వానికి
అంచెనాలు కడుతున్నాను;

కూడులేక మాడుతున్న
సంసారంలో గద్య పద్య
రచనలు వినిపిస్తున్నాను:

పైసాలేని పర్సు జేబులో పెట్టుకొ
ప్రపంచ పార్లమెంటులో సంగ్రహ
బడ్జెట్‌లు ప్రతిపాదిస్తున్నాను;

మనసులేని మనుషులతో
తమస్సులో ఫీట్లు చేస్తున్నాను.
కరుణలేని కాలంతో
కయ్యాలాడుతున్నాను;

మలుపులేని జీవితంలోకి
నిలువుగా తొంగి చూస్తున్నాను;
తెల్లబడిన మొహానికి ఎరువు
తెచ్చిన ఎఱ్ఱ రంగద్దుకొంటున్నాను:

వర్తమానం భూతంలోకి
జారుతుంటే భూతంలేని భవిష్యత్తుకై
ఎదురుచూస్తునాను:

—"కల్పవల్లి"

సర్కిలిన్స్పెక్టరు' చేత 'చెక్ మెషర్ చేయించాలింకా' అని ముగించాడు వీరభద్రుడు.

"కట్టుకోండి మరీ' అని సూచించాడు మేనేజరు

కంట్రాక్టరు వీరభద్రుడి కామాత్రం తెలి యదూ? తాతకి దగ్గులు నేర్పాలీ? ఈ గొలుసు కట్టు వ్యవహారంలో ఎక్కడెక్కడ ఎంతెంత టంకంపొడి వెయ్యాల్నో 'పెర్సంటేజీ' లెక్కన పోతుంటాడాయన. వర్కు ఆషామాషీగా జరి గిందనీ...కట్టుడు ఆరునెలలేనా మన్నలేదనీ... అప్పుడే 'రిపేరీ కి సిద్ధమనీ నసుగుతారు జనం... ఎవరికి తెలుసూ అందులోవున్న సాధక బాధకాలు? పాండవులవారి సంపాద్యం చాలావరకు దుర్యోధ నాదుల పిండాకూళ్ళకు సరి

వీరభద్రుడు సెలవు తీసుకుంటూ, చెప్పుల్లో

కాళ్ళు పెట్టుకుని మేనేజరుగారి దగ్గరికి వచ్చి, 'మన వెంకటనరసయ్యగారి కేమయినా ముట్టజెప్ప మంటారా?" అని అడిగాడు కంఠస్వరం తగ్గించి.

"ఎందుకూ ?" అన్నట్టు మొహం చిట్లించారు మేనేజరుగారు. తన ముడుపెక్కడ చిన్నదయి పోతుందో నన్న బెంగలో.

ఈ లావాదేవీలలో వెంకటనరసయ్య పాత్ర మేనేజరుగారి దృష్టికో మరుగున పడిపోయినా, తాత్సారం చెయ్యకుండా ఎస్టిమేట్లు' చెక్ చెయ్య డంలోనూ, కాగితాలు ఏ స్టేజిలోనూ బిడ్పో కుండా ఎప్పటికప్పుడు మేనేజరుగారి సూచనలందు కొని సజావుగా 'ఆఫీసునోట్సు లో 'పుటప్




చెయ్యడంలోనూ. అతగాడు ప్రతిఫలాపేక్ష లేకుండా. చేసిన నిష్కామకర్మ. తక్కిన కంట్రాక్టర్లయితే అసలు లెక్కలోకే తీసుకోలేదుగాని వీరభద్రుడికి మాత్రం గుర్తుకొచ్చింది.

సరే—ఏదో మంచివాడు పాపం" అన్నాడు మేనేజరు. అట్లాంటి సందర్భాలలో అతిగా ప్రసంగించరు మేనేజరుగారు.

'నేను చూచుకుంటా లెండి" అని చక్కాపోయాడు వీరభద్రుడు.

వెళుతోనే అరటిపండ్ల బజారులో ఆగి, కళ్ళజోడు సవరించుకొంటూ వరకాయించి చూచాడు వీరభద్రుడు.

పక్కరకేళీలు పసందయినవి వచ్చాయి కంట్రాక్టరుగారూ ఇమ్మనమంటారా?" అని పెద్ద సైజుగెలలు ఓ మూల పేర్చినవి చూపించాడు కొట్టాయన.

'అబ్బే - అంతపెద్దగెల అక్కర్లేదు లేవయ్యా. అని చివర వరుసలో ఉన్న ఒక చిన్నగెల వేలు పెట్టి చూపి. 'ఇందులోఎన్ని పళ్ళుంటాయటా ? అని అడిగాడు వీరభద్రుడు.

'యాభైదాకా వుండొచ్చు"

పిక్కిపిక్కి బేరమాడి దాన్ని కొనుగోలు చేశాడు కంట్రాక్టరు వీరభద్రుడు.

'చూడండీ పరశురామయ్యగారూ . దీనిచుట్టూ అరిటిరొట్ట పగవ్వందీగా కట్టాలండీ ... ఒక్క పండు సమేతూ పైకి అవుపడగూడదు '

కొట్టాయన 'ఓ" అని తలూపి నౌకరు కుర్రాణ్ణి పురమాయించాడు.

పళ్ళవరసకి పై తట్టున కాడ సుదీర్ఘంగావున్న గెలని ఎన్నిక చేశాడు కంట్రాక్టరు వీరభద్రుడు.

కుర్రాడికొక బేడ డబ్బులు ముట్టజెప్పి. దగ రుండి. అరిటి రొట్ట దండిగా అన్ని వేపులా వొత్తుగా చుట్టించేసరికి, రోలంత మందాన రోకలంత ఎత్తున, మాంచి ఉరువుగా పట్ట శక్యంగాకుండా తయారయింది అరిటి గెల.

"మా నారిగాణ్ణి పంపిస్తా అప్పజెప్పండిగెల." అని పైకం చెల్లించి ఇంటి మొహం పట్టాడు కంట్రాక్టరు.

ఉదయం. అప్పుడే తెకతెకలాడుతోంది. చిత్తం ఎండకి తెగ ఉక్క పోస్తుంది చింతలపూడి లైన్సు కట్టుడులో తనకి మిగిలిందెంతో స్వగతంగా లెక్క వేసుకుంటూ. చేతిలో గొడుగున్న సంగతి మర్చిపోయి ఉత్తరీయంతో మొహం వొత్తుకుంటూ ఇంట్లో అడుగుపెట్టాడు వీరభద్రుడు.

వసారా పక్కని పెంకుటిపాలలో బర్రెకని గోలెంలో కుడితి కలుపుతున్నాడు నారిగాడు.

"ఒరేయ్ ... పరుశురామయ్యగారి పళ్ళకొట్టు దగ్గరకివెళ్ళి..."

ఈయనకి పనిమధ్యలో పని చెప్పే అలవాటు జాస్తి. మళ్ళీ ఆరాలడిగితే కొరకొర లాడతాడు. నారయ్యకి మహా చిరాకు...

తలకి ఆదరాబదరా రుమాలు చుట్టుకుని సరాసరి పరశురామయ్యగారి పళ్ళకొట్టు కెళ్ళాడు నారయ్య. గెల కట్టించుకుని రిక్షామీద పెట్టించుకుని దాని మీద బైరాయించి అశోకనగరం పోనిమ్మన్నాడు.

అశోకనగరం ఏలూరు బస్తీలో ఒక పేట.

రిక్షా గతుకులు గతుకులుగా ఉన్న రోడ్డుమీద పోతోంది.

గెలని ఒకచేత్తో దబాయించిపట్టుకుని దానివంక పరీక్షగా చూశాడు నారయ్య. 'అబ్బో చాలా పెద్ద గెలే' అనుకున్నాడు. ముగ్గురు పట్టి రిక్షామీద కెక్కించాలిసి వచ్చింది !

రామచంద్రరావు పేట వెనెక క్రాసింగు దగ్గర గేటువేశారు. రిక్షా ఆగింది. ఏమిటిదీ ? అని అడిగారు చిన్నాపెద్దా. ఫలానాఅని చెప్పాడు నారయ్య.

కంట్రాక్టరు వీరభద్రుడు 'సప్లయిలు చాల తక్కువగానే చేస్తుంటాడు. పెద్ద పెద్ద ఇంజనీర్లనీ ఆఫీసర్లనీ నోట్ల కట్టలతోనే బిగించే అనవాయితీ ఆయనకి. ఎవొచ్చీ, సన్నకారు ఉద్యోగస్తులకీ, కొందరు మెగర గుమస్తాలకీ. చిల్లరగా అయిదూ పదీ ముట నిండుగా ఉండదనిపించి. అరిటి పళ్ళ గెల కొబ్బరి బొండాలనీ నారింజపళ్ళ బుట్టలనీ వార్పాసిగా పంపిస్తూ వుంటాడు. ఆ బుట్టలకి అడుగునపైనా ఎండుగడ్డి ఎక్కువభాగం ఆక్రమించేలా తనే కుక్కికుక్కి. బుట్ట పెద్దది సళువుగా ఉండేలాతయారుచేసి రిక్షాలమీద కెక్కిస్తూ వుంటాడు, ఇదీ అట్లాంటి సరుకే అయివుంటుంది.

సన్నకారు ఉద్యోగస్తులికి సన్నసన్నగా గడ్డికరిపించే పద్ధతులు కంట్రాక్టరు వీరభద్రుడికి వెన్నతో బెట్టిన విద్య.

రిక్షా పత్తేబాద చెరువుదాటి అశోక నగరానికి మలుపు తిరిగింది.

కొత్తగా కట్టిన మునిసిపాలిటీ కక్కోజీ దొడ్ల గోడల మీద ఆ మధ్య జరిగిన ఎలక్షన్ తాలూకు అభ్యర్థులపేర్లు రంగురంగుల అక్షరాలతో ప్రత్యక్షమయినై.

అందులో అవతల పేరాయన ఎలక్షన్లో నెగ్గినట్లు తలవని తలంపుగా కబురు వింటోనే; సంతోషం పట్టలేక గుండె ఆగి రపీమని రాలిపోయాడీమధ్య. ఇవతల పేరాయన, తప్పకుండా నెగ్గుతాడనుకున్నది రెండువోట్ల వారడిలో ఓడిపోయినట్లు పిడుగువంటి వార్త హఠాత్తుగా విని. 'కొరనరీ థ్రాంబసిస్" వచ్చి నిలుచున్న పాటున హరీ అన్నాడు.

'మాయదారి ప్రాణాలు " అనుకున్నంతలో 'బిల్డింగుల' గుమాస్తాపేరు మర్చిపోయినట్టు గుర్తుకొచ్చింది నారయ్యకి.

అదేదో 'సత్యన్నారాయణ", "సుబ్బారావు"వగయిరా పేర్లల్లే సాదాగా వున్న మూలాన అందులో ప్రత్యేకించి ఏ పేరా అన్న మీమాంస పట్టుకుంది వాడికి... అదేదో కొత్తపేరు...ఇదివరకెప్పుడూ ఆ గుమాస్తా దర్శనం చెయ్యలేదు తను, 'అశోక నగరం' అని చెప్పాడుగాని కామందు, ఆ పేటలో ఏవీధో ఏ మూలో తబిశీళ్ళు ఇవ్వలేదు. ఒకవేళ చెప్పినాచెప్పి ఉండవచ్చు; తను రుసరుసలాడడంలో స్పష్టంగా వినిపించుకోలేదేమో గోల.

ఆ వీరభద్రంగారి వ్యవహారమే అంతః 'సంతకి చీటీ చిట్టికి గాజులు' అన్నట్టుంది ఆయన తంతు .. ఎదురుగుండా లేని కామందుమీద ఎగిరి పడ్డాడు నారిగాడు స్వగతంగానే.

అది 'బిల్డింగ్ సొసైటీ'వారు కట్టిన కొత్త కోలనీ ... ఇటీవలనే మునిసిపాలిటీకి అప్పగించడం జరిగింది. ఓంప్రథమంగా మునిసిపాలిటీ వారు నిర్వహించిన సత్కార్యం సైడు కాలవలు తవ్వకం - అందులో మురికినీళ్ళు ముందుకి పోవాల్నో వెనక్కి నడవాల్నో పాలుపోక ఉన్న చోటనే నిలిచిపోయినై.

ఒక 'బిల్డింగు' దగ్గర ఇద్దరు పోలీసు జవాన్లు తచ్చాడుతున్నారు. తనకి కావలసిన ఇల్లు అదే అయివుంటుందనుకొని, అక్కడ రిక్షా ఆపించి, "బాబయ్యా...ఇక్కడ బిల్డింగుల' గుమాస్తాగారిల్లు యాడనండీ ." అని ఆరా అడిగాడు నారయ్య.

'పేరేమిటీ ?" అని అడిగారు జవాన్లు.

చెప్పలేకపోయాడు.

అంతట్లో అల్సేషియన్ కుక్క హౌ కటి భోయ్యమంది. దాని తోడేలు వాలకమూ అక్క

చూశాక మువ్వెపుటలు పోపినై నారదికి. వెనక్కి ఒక్కొ గంతేశాడు భీముని. దాన్ని స్తంభానికి కట్టేసిన ఇనుప గొలుసు గలగల లాడగానే గుండె మళ్ళీ సాఫీగా కొట్టుకుంది.

ఆ కలభాకి ఇంట్లోనించీ ఇల్లాలు బైటి కొచ్చిందా. మెడలో వొంటిపేట గొలుసూ.. చేతికి రిష్టువాచీ ..కాళ్ళని హవాయి స్లిప్పర్లు . ఓయబ్బో ... ఇంట్లోకూడా చెప్పులేసుకుని తిరిగే పెద్ద ఆఫీసర లోగిలిగామోసు ... అనుకున్నాడు నారయ్య. లేకపోతే గుమాస్తాగారి సతీమణి ఇన్ని హంగులు పొలకబోసేనా !

ఆమె బైటకి వస్తూనే. "ఏమిటి ? ఎవరు కావాలి ' అంది అధార్టీగా.

పోలీసాఫీసులో బిల్డింగుల గుమాస్తా' గారిల్లు ఎక్కడండీ ' అని బిక్కుబిక్కుమా అడిగాడు నారయ్య.

ఆ ప్రశ్న తప్పించి రిక్షాలో ఏమిటది అన్న ఆరా తీసిందామె.

' తెచ్చాను కోళిలండీ' అన్నాడు నారయ్య. 'కంట్రాక్టరు ఈరభద్రంగారు పంపినారుతెగండి" అనికూడా బైటపెట్టాడు గొప్పగా. వివరంగా చెబితే ఆ బిల్డింగుల గుమస్తా ఇల్లెక్కడో కాస్త అమ్మాకి ఇస్తారేమోనని వాడి ఆశ.

ఇది డెప్యూటీ సూపరెంటుగారి ఇల్లయ్యా' అని ఓ ... ఒక్కొ అరుపు అరచి తలుపు దుప్పి దయ్యేలా వేసుకొని చక్కా బోయిందామె.

గిలి డెప్యూటీ సూపర్నెంటు గారికయితే లోపలికి రాపీ దిక్కా" అని గేటు తెరుస్తూ యుక్తిగా నవ్వా గేత జవాను.

... పో" అనుకున్నాడు నారయ్య 'గిలి కోడి ... ంటున్నాడు నాయాళ్ళు" అని సద్దుకుని ఉక్కి...

ఈ దుంబారంగా లోపల్నుంచి వెలి... డెప్యూటీ సూపర్నెంటుగారు అమాట్న దారల పైజామా జుబ్బా, గళ్ళలుంగీ, బర్కాతువాలా వేసుకుని బైటి

కొచ్చాడు.

వరాసగా 'ఏమిటదిరిక్షాలో?' "ఎవరికి?", "ఎవరు పంపారు?" అని మళ్ళీప్రశ్న పరంపర పొదిలాడు. నారయ్య మళ్ళీ ఏకరువు పెట్టాడు.

'గిలి చాలా పెద్దదే !" అని అంతర్గతంగా అనుకోవలసింది. ఉండబట్టలేక పైకే అనేశారు డెప్యూటీ సూపర్నెంటుగారు.

ఎంతకీ 'బిల్డింగుల" గుమస్తాగారి ఇల్లెక్కడో తెలుసునవిగానీ తెలియదనిగానీ, ఎవరూ చెప్పిన పాపాన పోలేనంత వరకూ. దానికన్న రిక్షాలో ఉన్న ఎరుకేమిటో అది ఎవరు ఎవరికి సరఫరా చేస్తున్నారో . ఈ ఆరా లెక్కువైపోయినై ! ఒక టికి రెండు సార్లు చెప్పకనూ తప్పలేదు నారదికి.

ఎట్టకేలికి.. బిల్డింగుల గుమాస్తా వెంకట నర సయ్యకా ?... అని సమాచారం అందించారు 'డెప్యూటీ సూపర్నెంటు'గారు.

'అదే - బాబయ్యా - ఎంకటనరసయ్యగారండి ఎంకట నరసయ్యగారు" అని చట్టన జ్ఞాపకం వచ్చి. పోయిన వస్తువు దొరికినట్టు, ఏకి ఊగి పొయ్యాడు నారయ్య.

దవడ గీరుకొంటో, 'అవతల ఏదో వీధిలో ఉండాలి మరి అతని ఇల్లు' అని ననిగేసి చక్కాబొయ్యాడు 'డెప్యూటీ'.

గిల్లి తమకోసం. కాదని తేలిపోయిం తరువాత ఇక దాన్ని గురించి ఆసక్తి క్షీణించి పోయింది అందరికీ.

'డిస్ట్రిక్టు సూపర్నెంటు' దొరగారు క్యాంపులో వున్నప్పుడు 'డెప్యూటీసూపర్నెంటు' డి. ఎ. వోలో అర్జంటు కాగితాలు చూస్తుండటం రివాజు. అడపా తడపా 'టి యే. బిలులూ,' 'కన్‌టిన్‌జంటు బిల్లులూ ఆడిట్ చేసే దుకూ, క్యాషిబుక్కు తణిఖీకనీ, డెప్యూటీ సూపర్నెంటు' తరుచు డి ఎ వో కి వెళ్ళాలిసి వొస్తుంటుంది జిల్లా పోలీసు ఆఫీసుని డి. ఎ. వో అంటారు.

డి. ఎ. వో కి ఆయన ఒక చిన్న దొరకింద లెక్క.

పెద్దదొరకన్న చిన్నదొరకే ఆఫీసు గుమాస్తాలు

# బాతాఖానీ

పాఠక మహాశయులారా
మీ వినోదంకోసం నివేదించే ఈ అక్షరాల హత్యాసాహిత్యాన్ని చదివి మమ్ము
ఆనందింప గోరుచున్నాము.
దిన పత్రికలో సంపాదకీయము
పెద్దన 'మన్ను' చరిత్ర వ్రాసెను కావున
రాయలు 'గండపెండెలము' కాలికితొడిగెను
నిత్యకల్యాణము 'పిచ్చి'తోరణము
ఎవరు తీసుకొన్న గోతిలో వారేపుడతారు
కొన్ని చిత్రాలు 'జత'
దినోత్సవములు జరుపుకొనుము
ఉప్పు కప్పు'రంగు' ఒక్కపోలికనుండు
"నీరా ? నీరా ?"
అవినీతి నిరోధక శాఖలు అని
'నీతినిరోధక' శాఖలు
ఆ 'దివారము' మేఘసందేహము
తెనుగులో చాలామంది అనువధించినారు
ఆకాశవాణి నిలయ 'విధ్వంసులు'
దల మోహనరంగా నీకునాకు
జోడు 'కరచెను' గదరా !
లోకులు 'క్రాకులు'
ఇద్దరూ లేక ముగ్గురు 'చూలు'

సుధామ

ఫలానా అన్న ఆకళింపు ఎక్కువ. తన సంగిరికి 'ఆడిటింగు' కని వొస్తున్న గుమాస్తాలలో, బిల్డింగుల గుమాస్తా వెంకటనరసయ్య పోలికలు గుర్తుకి తెచ్చుకున్నారు డెప్యూటీసూపర్నెంటుగారు

అతగాడు చాల బుద్ధిమంతుడనీ, నకిలీ అంటే సుతరామూ గిట్టనివాడనీ విన్నాడే ! మరి ఈ నల్లంబ లేమిటి ?

చిన్నదొరకి అడుగుమట్టు ఉన్నోగ ఫాయానా చెయ్యి తడిచేసుకునే చిన్నకారు మనుషులంటే కొంత సానుభూతి లేకపోలేదు. అలాంటి మాట వుల్ని కాస్త చూచీచూడనట్టు పొయ్యే అలవాటుంది వారికి. కానీ, అతని నిజాయితీ పరులన్నట్టు 'పోజు'లిచ్చి మామ్మూలు కూడ వాసనకి అతీతుల మన్నట్టు డబ్బా వాయించుకునీ వాయింపించుకునే దగుల్బాజీలంటే అయనకి తట్టుగాలి.

అతని వ్యవహారమేమిటో కాస్త ఆరాతీయ్యాలి...పెద్ద దొర చెవిని వెయ్యాలొకసారి .. అనుకున్నాడాయన.

(ఇంకా వుంది)





# అరటిపళ్ళగెల

కొనకళ్ల వెంకటరత్నం

(గతసంచిక తరువాయి)

రిక్షా సాగిపోతోంది.

ఆ పేటలో వీధుల పేళ్ళన్నీ ఆదోలా వున్నాయి నారడికి. 'మాదయగారి మల్లయ్య వీధి' అనీ, 'అల్లసాని పెద్దన వీధి' అనీ, 'ముక్కు తిమ్మన్న వీధి' అనీ... 'ఏందో... పూర్వోత్తరపు పేర్లు... నోరు తిరక్కుండా వచ్చెనే." అని కాస్సేపు పణుక్కున్నాడు. ఈ పెద్దాళ్ళంతా భారీగా చందా లిచ్చిన మోతుబరి ఆసాములేమో అని సరిపెట్టు కున్నాడు.

ఇకపోతే ఈ పేటలో అందరూ ఉద్యోగస్తులూ ప్లీడర్లూ, చదువుకున్న మారాజులూను; ఒకరితో ఒకరు ఓ పట్టాన మాట్లాడుకోరు. మాట్లాడితే నామర్దా! ఒక ఇంటాయన పేరు ఆ పక్కింటా యనకయినా తెలియదు. ఎవళ్ళ గొప్ప వాళ్ళది ఎవరి హుందాకి వారే మురిసిపోతుంటారు లోపల

దానికితోడు అవన్నీ డాబాయిళ్ళు. గుర్తు తెలి యక తిరిగిన వీధే తిరిగాడు కాస్సేపు

ఆ తరువాత రిక్షా పెద్దింజనీరు గారింటిదగ్గర ఆగింది. రెండు జెడలేసుకున్న ఇల్లాలొకామె జుత్తు ఎగపన దోసుకుంటూ బైటికొచ్చి 'ఎవరు కావాలి?" అంది. ఫలానా అని మళ్ళీ ఏకరువు పెట్టాడు నారయ్య.

"వెంకటనరసయ్యగారు - వెంకటనరసయ్య గారు'... రామనామ స్మరణకింద నాలుగైదుసార్లు పునశ్చరణ చేసుకున్నాడు నారయ్య. ఈ సారిగాని మర్చిపోతే మళ్ళీ వెనక్కి డిప్టీ సూపర్నెంటు గారిం టికి రిక్షా మళ్ళించాలిసి వస్తుంది

"వెంకట నరసయ్యగారా? వెంకట నారాయణ గారా? సరిగ్గా జ్ఞాపకం తెచ్చుకోవోయ్ పెద్దోడా, అని ఒక్క ఉరు మురిమిందామె.

ఆ గాబరాలో నారయ్యకి సందేహ మొచ్చింది

లోపల పస్తాయిస్తున్న నౌకరు కుర్రాణ్ణి గదమా యించి. "గురువులూ చూస్తావేమిరా?...ఎళ్ళ గెల పెద్దది పనకే అయివుంటుంది .... గేటు తియ్య వేమిరా దెష్టా" అని హెచ్చరించింది కూడా.

నారయ్యకి తెలివొచ్చింది ఆమట్నా. "ఇది బిల్డింగుల గుమాస్తా వెంకటనరసయ్యగారి కండీ, కంట్రాక్టరు ఈరబద్రంగారు పంపినారండీ.. చక్కరకేళీగెలండీ' అని రిక్షామీదనించే గొంతు చించుకుని రిక్షావాణ్ణి ముందుకి పోనిమ్మన్నాడు.

ఎవళ్ళకివాళ్ళు గెల కొట్టెయ్యాలని చూస్తుం దారు నేనా వదేదీ?" అని వ్వ కాలుపోయి, గెల పెద్దదయితే తమదే అవ్వాలిగామాలు, అను కున్నాడు.

రిక్షా ముందుకి సాగిపోయింది

పేటిగట్టునించీ కిరాయికి తోలే ఇసకబళ్ళు ఎదు రయినై. ఎరకాలాళ్లు పందిపెంట లేరుకొంటూ పోతున్నారు. మునిసిపాలిటీ చెత్తబండి మీదనించి ఎగిలిన కోడిగుడ్డు డొలకలు రోడ్డువారనే జారి ఎడుతున్నాయి.

ఆ తరువాత రిక్షా కమ్మర్షల్ టాక్సు ఆఫీసరు గారింటిదగ్గరా, 'ఇన్‌కంటాక్సు ఆఫీసరు' గారింటి దగ్గరా, 'సబ్‌జడ్జీ గారి బంగళాగేటు' దగ్గరా కలెక్టరు క్యాంపు గుమాస్తా ఇంటిదగ్గరా ఆగింది.

నారిగాడి కంఠశోష పడలేక, "ఎక్కడో ఒక చోట పడేసి పోవయ్యా" అని ఉచితంగా సలహా ఇచ్చారు కొందరు.

ఆ బంగళాలన్నీ ఇంచుమించు ఆఫీసర్లుండే వేను ఇలాంటి సప్లయి'లు తరచు రుచిచూచిన వాటేను. అంచేత రిక్షా ఎక్కడాగినా గేటు తలుపులు తెరుచుకోకా, 'లోపలికిరానీ' అన్న ఆహ్వానం ఎదురవనూ జరుగుతోంది.

మొత్తానికి ఆ వీధి, అవతల వీధీ, ఒకటేమిటి ఆవాడవాడంతా రిక్షాసేసుకు తిరిగినా అవసరమైన లోగట్టా చిక్కనేలేదు నారయ్యకి. కాపి. ఫలాని బిల్డిం గుల గుమాస్తా వెంకటనరసయ్య గారికి ఫలాని కంట్రాక్టరు వీరభద్రుడుంగారు చక్కెరకేళీ గెల నజరానాగా పంపుతున్నారన్న ముహూర్త ... లంకాదహనమయినట్లు ... ...ది.

ఆ పేర్లు మూడూ ... కంఠతా ... కూడా.

ఆ దెబ్బతో, అశోకనగరంలో అంత వరకూ అనామకుడుగావున్న ఒకానొక వెంకట నరసయ్య, పోలీసాఫీసు' లో బిల్డింగుల గుమాస్తా అనీ, ఆయనకి కంట్రాక్టర్లదగ్గరనించీ సవయిలా' దొళ్ళ దోపుగా వస్తుంటయ్యనీ, ఆ చుట్టుపక్కల మోగిపోయింది.

ఈలోగా ఒకపిల్ల సమ్మేరీ వచ్చి పడింది.

రిక్షాడ్రైవరు కట్టుబోగరుబోదల్లే వున్నాడు. అశోకనగరమని చెప్పి అర్ధరూపాయికి మాట్లాడు కున్నాడు నారయ్య.

'ఇల్లిల్లూ తిరణాలకింద తిప్పుతున్నావు - ఇదేం దయ్యా! అని పుచ్ఛణకి దిగాడు వాడు.

అసలు అర్ధరూపాయిలో వెళ్ళమొచ్చునని. పదణాలంచెప్పి. కామందుదగ్గర తిరిపెలా జేడ డబ్బులూ చెక్కేద్దామని ప్లాను వేసుకున్నాడు వాడు. తీరమోపి ఇప్పుడు మొదటికిమోసమొచ్చేలా వుంది! ముప్పావలా ఇమ్మని పేచీకి దిగాడు వాడు. లేకపోతే రోడ్డువారని దించేస్తానన్నాడు అరటిపళ్ళగెల. పదణాలుదాటి ఎంతఖర్చుపెట్టినా తనుకాస్త పిక్కినట్టేలెఖ్ఖ కంట్రాక్టరు వీర భద్రుడు దృష్టిలో. ఇప్పుడెలా చచ్చేది?

పెద్ద గలాటా అయింది రిక్షావాడితో

పదిమందీ పోగయ్యారు చుట్టూ

"ఎవరిల్లు కావాలి?.ఏమిటిది, గెల, ఏమి

గెల ... పంపారు?' అన్న ప్రశ్నలు మళ్ళీ పునరావృత్తమయినై. అన్ని ప్రశ్నలకీ పేరు చెప్పాడు అందరికీ. ఓపిగ్గా సమాధానమిచ్చాడు నారయ్య. రిక్షావాడికి ఎగస్పార్టీగా తనకి వత్తాసీ ఎవ్వారవి ఆరా! వినుగులేకుండా 'బిల్డింగుల గుమాస్తా వెంకటనరసయ్య'. అంటూ మొదలు పెట్టి చివర రికంటాపారం అప్పగించాడు నారయ్య.

అందరి నాలికలమీదాపడి ఆ పేర్లు నానుతో పోయినై ఆ వేళ.

తుని తగవుకింద పదకొండణాలకి పైసలు చేశారు నలుగురూను.

సరేనన్నాడు నారయ్య.

రిక్షా ముందుకి సాగిపోయింది.

* * *

"నేను అర్జంటుగా ఆఫీసుకి పోవాలి—వడ్డించు" అన్నాడు వెంకటనరసయ్య హడావుడిగా.

అప్పుడే ఆఫీసు నించి వొచ్చిపడ్డాడు. మొహాన్ని చిరుచెమట పట్టింది. కర్చీఫ్ తో వొత్తుకున్నాడు పంచెవిప్పి గబగబ లుంగీ చుట్టబెట్టుకున్నాడు. ప్రొద్దున్న పదింటికి ఆఫీసుకి వెళ్ళాడు. ఐదింటికి వచ్చాడు. మళ్ళీ పదకొండు గంటలకి వెంచెయ్యాలి.

వస్తూనే ముందుగదిలో అయిమూలగా అరిటి రొట్టతో పెద్దగదలా బందోబస్తుగావున్న గెల కంట బడింది.

'ఏమిటిదీ?'

'చక్కెరకేళీ గెలట. మీరు పంపమన్నారట గా?' అంది అన్నపూర్ణమ్మ పిచ్చాయిస్తూ.

'ఎవరు పంపారటా' అని అడిగాడు వెంకటనరసయ్య బొద్దింక మీద కాలేసినట్లు అదిరిపడి.

'కంట్రాక్టరు వీరభద్రుడట పంపాట్ట - మీకు తెలియలేదా?' ఆయోమయంగా చూచిందామె

'ఓసి నీ మొహమ్మండిరి దే' అని తువాలు విసిరేసి కొట్టాడు వెంకటనరసయ్య.

అతని కర్థమయింది. ఈ వీరభద్రుడు మేనేజరుకేమో పందలు పందలు దోచిపెట్టాడు అతనికి తెలుసు. ఎప్పుడెంత ముడుతున్నదీ మేనేజరుగారి 'ఆళీ వద్దన్నా తన చెవిగొరికి పోతూనేవున్నాడు ఏదో లాంఛనంగా తన కళ్ళు తుడుద్దామని ఈ అరిటిపళ్ళగెల మెహర్బానీగా తన యింటికి పంపాడుగావును దుర్మారుడు

వెంకటనరసయ్య పళ్ళు పటపట కొరికాడు.

గబగబ గెల విప్పదీశారిద్దరూను. బందెడు రొట్ట పోగయింది.

లోపలనించీ ప్యాకెట్టువిప్పిన బంగారు నగలా మిసమిసలాడుతూ ఎచ్చగా బైటపడింది ఒక చిన్న చక్కెరకేళీ అరటిపళ్ళగెల. ఎల్లు ఒక యాభయ్యుండేను. అరవయ్యుండేను.

"తిప్పి పంపేయనా?" అనుకున్నాడు కాస్సేపు పంపాల్నంటే ఆ రొట్టంతా మళ్ళీ గెలచుట్టూ కట్టుదిట్టంగా కట్టించాల్నే దానికెంత పనితనముండాలి?

'అదిసరే ... తిరిగి పంపాలంటే రిక్షాకి రూపాయికి తక్కువకాదు మనకి .. ఆలోచించుకోండి అని వడ్డనలో మునిగిపోయింది అన్నపూర్ణమ్మ.

'ఛ ఛ ఛ అని చీదరించుకున్నాడు వెంకటనరసయ్య. పైగా ఆ వీరభద్రుడి ఎక్కౌంట్లో తనకి తెలియదుకూడాను ... ఇప్పుడు తను ఆఫీసు'కి పదకొండులోపున తగలడాలి

ఆదరాబాదరా మునివంట నాలుగు మెతుకులు కొరికి, కాయితాల దస్త్రం చంకనెట్టుకుని సైకిలెక్కాడు వెంకటనరసయ్య

త్రోవలో ఎరిగున్న ఆసాములు ఒకరిద్దరు ఆపుచేసి, సైకిలాపుజేసి "ఎవరో ఒకతను పాపం మీ యింటికోసం తెగవెతుకుతున్నాడయ్యా రిక్షా మీద... కంట్రాక్టరు వీరభద్రుడట..."

సగంలో తుంచేసి, 'అదా ... సరె సరె ... వచ్చిందిలెండి' అని ఒకళ్ళ తరువాత ఒకళ్ళని వొదిలించుకుని, చెమటలు కక్కించుకొంటూ గార్డు రూం లో సెన్ట్రీ' పదకొండోగంట కొడుతుండగా ఆఫీసు ఆవరణలో పడ్డాడు వెంకటనరసయ్య.

అన్నపూర్ణమ్మ పెనిమిటిని ఆఫీసుకి పంపి తనూ భోంచేసి కంచాలు కడిగింది. ఆయన లుంగీ, టవలూ, తన చీరా, రంగు దుప్పట్లూ, మాసిన తలగడా గలేబులూ, నూతి చప్టామీద పరిచి సన్ లైటు' పట్టించి సుబ్బరంగా ఉతికి వైర్ ఫెన్సింగు' మీద ఆరేసింది. ఆమట్న, బాబిగాడు స్కూలునించీ వచ్చాడు. వాడికన్నం పెట్టి కంచం చుట్టూ కూరా నారా, పులుసూ పప్పు స్టీలు గిన్నెలలో వుంచి వడ్డించుకుని తినమని ఈలోగా పనిమనిషివస్తే అంట్లు పడేసింది అది అంట్లు తోమినతరవాత తొలిచి ఒక్కటొక్కటీ అలమారులో పర్దేసి కాస్త నడుము వాలుద్దామనుకొన్నంతలో పొరుగింటి అలివేలు వైకుంఠపాళీ చేత్తో పట్టుకొని పావులడబ్బా తెరిచి ది

అడుగుపెడుతూనే, గదినిండా అరటిరొట్టా ఆ చివ్వర మిసుకు మిసుకుమంటూ ఒక అరిటిపళ్ళ గెలా కన్నుచెదిరేలా కనిపించిందామెకి. 'ఎక్కడిదీ కొన్నారా?' అని అడగనే అడిగింది: అడక్కుండా వుంటుందీ?

అబద్ధంచెప్పే అలవాటు బొత్తిగా లేక.. 'ఆ.. ఎవరో పంపారులెండి' అన్నది ముక్తసరిగా అన్నపూర్ణమ్మ. అమట్న, 'ఎవరు పంపారూ? ఎప్పుడు పంపారూ? ఎందుకు పంపారూ?' అని యక్ష ప్రశ్నల లక్ష ప్రశ్నలు వెయ్యనేవేసింది ఎవరో పంపారు అన్న కీలకమందించిన తరవాత ఇక తతిమ్మా నిజమంతా కూడాయి తిప్పగానే ఎల్లొచ్చినట్టు యథాతథంగా తుంపులు తుంపులుగా బైటపడక తప్పనూ లేదు.

అక్కడికీ అయిష్టంగానే చెబుతున్నది అన్నపూర్ణమ్మ. సంకోచిస్తూ సమాచారం వెనక్కిలాగి పడుతున్న కొద్దీ గుచ్చిగుచ్చి అడగాలన్న తపన డిగ్రీల మీద ఎక్కువయింది అలివేలుకి.

అందులోనూ అలివేలు గజెట్ లాంటి మహాతల్లి ఆవిడ చెవినివేసిన చీమంతవార్త, మరు క్షణంలో, ఊరూ వాడా జెర్రిపోతులా పాకేస్తుంది.

'అన్నట్టు మీ ఆయనిప్పుడు 'బిల్డింగు శా' గుమాస్తాకదూ' అన్నది అలివేలు.

అన్నపూర్ణ గతుక్కుమంది; ఆ సంగతి ఆమెకే తెలీదు.

* * *

మధ్యాన్నం మూడు గంటలయింది కాంటీన్ కి వస్తూ పోతూనో, వరండాలో ఒకటీ అరా సిగరెట్టు దమ్ము పీలుస్తోనో, గుమాస్తాలు కాస్త విశ్రాంతిగా వొళ్ళు విరుచుకుంటున్నారు తను రాసిన కాయితాలు పట్టికెళ్ళి మేనేజరుగారి 'టేబిలు'మీద పెట్టివద్దామని బయలుదేరాడు వెంకటనరసయ్య.

ఒరే చక్కెరకేళీ అని వెనకనించీ ఎవరో పిలిచారు. ఎందుకోమరి...తనే అయి వుంటుందని ఎలా తట్టిందోమరి ... వెనక్కి తిరిగాడు వెంకటనరసయ్య. పిలిచింది రాయప్ప. "నా కాయితాలుగూడా మేనేజరు 'టేబిల్ మీద పెట్టరా అబ్బాయ్' అని తన ప్యాడ్ కూడా అందించి, మొహానికేదో కొత్తవెలుగొచ్చిందిరా వెధవన్న" అని మాటమార్చాడు రాయప్ప. ప్యాడ్లు రెండూ మేనేజరుగారి టేబిలు మీద పెట్టి వచ్చేసి తనసీట్లో కూచుని 'టపాలు సర్దుకుంటున్నాడేగాని వెంకటనరసయ్యమనస్సు మనస్సులో లేదు. "చక్కెరకేళీ" అని రాయప్పగాడు తనని పిలిచిన పిలుపులో వున్న అంతర్యం మెల్లిగా జీర్ణించుకునేసరికి వెంకటనర్సయ్యకు మెదడంతా కలకబారిపోయింది. ఈ అరటిపళ్ళగెల వయనం వీడిదాకా ఎలా వచ్చిందా అని ఎంత బుర్రబద్దలుగొట్టుకున్నా అతనికంతు బట్టలేదు

సాయంత్రం ఇంటికివెళ్ళేలోగా నూరిగాడూ ఆదెకూత కూశాడు.



ఒక విద్యాలయంలో స్త్రీలకు ఆత్మరక్షణ క్లాసులంటూ జరిగాయి. చివరిలో మాస్టరమ్మ కొన్ని ప్రశ్నలడుగుతూ తమాషాగా "ఎవరేనా ఒక కొంటె కుర్రవాడు నిన్ను ముద్దుపెట్టుకోడానికి ఆకస్మికంగా వాటేసుకుంటాడనుకో అప్పుడు ఏం చేస్తావు?" అని ప్రశ్నించింది.

"అప్పుడూ నేనే పైచేయిగా వుంటాను. ఒకటికి రెండు యిచ్చుకుంటాను" అని ఒక జవాబు.

"ఏమిట్రా ఆ వేలాపాళ" అని ఎదురు తిరగనా అనుకున్నాడు వెంకటనరసయ్య. అమట్న మాటకి మాట పెరిగి. ఏదో కొంత మేరకయినా అప్పటి దాకా మరుగ్గావున్న అరటిపళ్ళగెలని తెచ్చి ఈ కచ్చేరీ సంతలోదింపనా అనిపించి. వినిపించుకోనట్టు ఎరాకు నటించి, తెలివిగా పై దొలగిపోయాడు

ఇంటికి రాగానే అన్నపూర్ణ చెప్పింది "ఏమండోయ్-మనింటికి అరిటిపళ్ళగెల వచ్చిందని ఊరూవాడా మోగిపోయిందండీ.. ఆ దిక్కుమాలిన రిక్షా సి. టి వో గారి డాబాముందాగిందట; డిప్టీ సూపరెంటుగారి మేడముందాగిందట... మరి- దేవుడు మేలుచేస్తే ... పెద్దింజనీరుగారి బంగళాముందాగిందట ..ఈ పక్క వీధులన్నీ తిరిగి తిరిగి. మీ పేరుజెప్పి. కంట్రాక్టరు వీరభద్రుడి పేరు జోడించి...ప్రతిచోటా టాం టాం చేసి వదిలిపెట్టేసటున్నాడు ఆ మాయవచ్చినాడు ... మనిల్లుతెలీదేమో వాడికి' అని బుగలు నొక్కుకుంది అన్నపూర్ణమ్మ.

వెంకటనరసయ్య నొసలు అరచేత్తో పట్టుకుని పావకాళంగా ఆలోచిస్తున్నాడు రాయప్పా. మూడిగాడూ ఏక - పీమల్తో అపోరించారు

గెల పట్టించుకొచ్చిన పోసుకోయకి తన యిలు మున్సానిక మున్సీపం తెలిసివుండదు ..తెలిసానికి తనేమన్నా "జెట డాఫీసరా మెడపయిడన తల కాయ ఉన్నవాడిసల్లా అడిగే వుంటాడు. అడిగిన వాళ్ళందరికీ వైనం చెప్పే వుంటాడు. ఆ లటిల్ కృష్ణి గోప్యంగా ఉంచాలిసిన ఖర్మ వాడికేమి పట్టింది? అసలు ఆ గెల పంపిన వీరభద్రుడ్ని అనాలి. గెలపట్టికెళ్ళి బిల్డింగు'ల గుమాస్తా కిచ్చి రమ్మనమని ఏ నల్లమందు భాయీకో ముఖావంగా పప్పగించి ఉంటాడు. వాడేమో పాపం కష్టపడి. ఇల్లిలూ తిరిగి. వాకబు చేసుకుని. గెల తన యింటికి 'కరక్టుగా చేర్చి వుంటాడు?

ఇంతకీ ఈ అరిటిపళ్ళ గెల ఏమిచెయ్యాలి? అదీ సమస్యే అయింది

ఇంట్లో చూడబోతే తనూ, అన్నపూర్ణా బాబిగాడూ... సహోతించే ముగురూ మూడు నాలుగులు ఒక డజను పళ్ళు చెల్లించగలరు. మిలవుండే పరుకా ఏమన్నానా పీక?

మధ్యాహ్నం టిఫిన్ కింద ఆఫీసుకి తీసుకు వెళ్ళింది నాలుగుపళ్ళు అన్నది అన్నపూర్ణ. కాని. 'ఆఫీసులో అందరి బుర్రల్లోనూ ఈ చక్కరకేళీ గెల మెసులుతున్నట్టు అనుమానం వేధిస్తోంది తను కుర్చీలోనూ, తన కేబిను మీద చక్కెరకేళీలూ అవుపిస్తే రిపలుతున్న బూడదల రవ్వలు మెదులుతయ్యేమో గోల!

భార్యాభర్తలిద్దరూ సంప్రదించుకున్నారు.

మొటమొదట అగ్రతాంబూలం కింద అలివేలమ్మకి ఒక అరడజను పళ్ళు పంపారు.

ఆ తరవాత కొత్తకొత్త ఇరుగూ పొరుగూ పంజారాలుచేసి చేతులు దులుపుకున్నారు ప్రతుకు జీవుడాని

దానితో గుప్పుమంది.

వెంకటనరసయ్యగారికి చక్కరకేళీ గెల వచ్చిందని, ఏదో లీలగా మాత్రమే విన్న పక్కింటి గృహిణులు కొందరికి ప్రత్యక్షసాక్ష్యం లభించినట్టయి—

"ఆహా నిజమేనన్నమాట" అని కళ్ళారేని చెప్పుకున్నారు.

బిల్డింగుల గుమాస్తాకదూ .. ఇలా రోజూ వస్తుంటాయిగామాలు .. ఏదో ఇవి ఇప్పుగాకా. పెట్టించారుందుకు వీలులేదా .. ఏ మొహానా నా మొహానా నాలుగు పళ్ళ గిరాటేసింది మహాతల్లి ఏదాయినా ఎరుగుదుమా?" అని ముక్కు మూతి విరుచుకుని. పక్కింటి ఎల్లమ్మ పుల్లమ్మతోనూ. పుల్లమ్మ సూరమ్మతోనూ చెవులు కొరుక్కోవటంలో వైర్‌లెస్ టెలిగ్రాఫ్ మదిరి పాకిపోయింది వెంకటనరసయ్యగారింట చక్కరకేళీలు దిగినమాట.

మర్నాడు ప్రొద్దున్న అన్నపూర్ణమ్మ 'ఏమండీ ఈ కిటికీ వరండాహో ఒకచిన్న అరిటిపళ్ళ అత్తం పెట్టాం కనుడదేమిటీ?" అని అరా అడిగింది ఎలక ఎత్తుకుపోయినదేమోనని పూజల గదిలో దేవుళ్ళాడింది కాస్సేపు.

హోమ్‌వర్కు చేసుకుంటున్న వెంకటనరసయ్య. 'నాకు తెలీదు' అని మళ్ళీ కాయితాలలో మునిగిపోయాడు.

'పదిహేను ఉండాలి అత్తంలో...మధ్యాహ్నం చూస్తేనేమో ఎనిమిదున్నాయి ఇప్పుడు చూస్తే ఒకటేవుంది." అప్పలమ్మకి అంట్లు ఎదేస్తూ నసిగింది అన్నపూర్ణమ్మ.

అప్పలమ్మకీ ముట్టినై ఒక హస్తం.

అది ఆ అయిదు పళ్ళూ అక్కడే నోట్లో వేసుకుంటే సరిపొయ్యేది అలా ఎందుకు చేస్తుంది? ఇంటిపొగరు మగవదికి పెడదామని కాయితంలో చుట్టి, ఏట కొంగున కట్టి తను పనిచేసేవాలుగిళూ తిప్పి మరీ ఇంటికి తీసుకెళ్ళింది.

ప్రతిచోటా 'ఏమిటవీ? ఎవరిచ్చారూ? అని ఇంటి ఇల్లాలు అడగనే అడిగింది. అప్పలమ్మ వర్ణిస్తూ చెప్పనే చెప్పింది.

'వెంకటనరసయ్యగారింటికి ... ఈరబద్రం గారు పంపినారంట' అంది దీర్ఘాలుతీస్తూ.


"అలాగా!" అని కంఠస్వరం తగ్గించి, "ఎదరింటావిడకి పంపిందిలే పదిపళ్ళు మాకెందుకు పంపిస్తుందీ!" అని మూతిముడిచి అదో కాపేషికింద పెంచుకుంటుంది ఒక అమ్మ.

"అప్పుడప్పుడు వస్తుంటయన్నమాట" అని ఊహాగానాలు చేసిందొకామె.

'ఆ ..రాకేం? వస్తూనేవుంటయమ్మగోరూ .. నాపోచా మాటేం? ఏమీ ఎరగనట్టు పేదారప్పలారుస్తారాయమ్మ ... నాకయినా పిడిపేవా పిటి ఈతూరి .. ఓ పండెడు అరిటిరొట్ట బైటపడేసినారునేగంటి .. ఆ చెత్తంతా ఊడవలేక వచ్చినాను...ఎలాగూ తెలిసిపోనాదిగందా అనీ దాగులు ఎడినయ్యని ఈ నాలుగుపళ్ళూ చేతులో పెట్టింది. నాటికి నేడు

అప్పలమ్మ ప్రగితాలు వీధి ఆ చివరనించీ ఈ చివరికి వినిపిస్తుంటాయి.

* * *




మర్నాడు బాబిగాడు స్కూలుకి వెళ్ళిన జాడే లేదు. కుంపట్లో బొగులార్పుతూ 'ఇవాళ స్కూలు లేదేమిటా?' అని అడిగింది అన్నపూర్ణమ్మ. మూతి ఎక్కెందగ్గర కాళ్ళుకడుక్కుని తలుపేసుకుని లోపలికి పోతున్నాడు వాడు. ఇత్తడి చెంబుచ్చుకుని ఒకటికి నాలుగుసార్లు అగుపించాడా మెకి రాత్రించీ. పాసనాలు ఎట్టుకున్నయ్యేమో పెద వన్నకి

ప్లాస్టిక్ బకెట్‌లో చీరకుచ్చిళ్ళు గుంజి పిడుచుకుంటుండగా చటుక్కున మనసుకి తట్టిందా మెకి.

'ఆ కిటికీ వరండాలో అరటిపళ్ళ అత్తమొకటి పెట్టారు. ఆ పళ్ళు అలా వెడుతూ వొకటీ ఇలా వెడుతూ ఒకటీ నోట్లోగాని వేసుకున్నావేమిట్రా కొంపదీసి పదిహేను ఇరవై పళ్ళదాకా ఉండాలిమరి అత్తంలో అని గద్దించింది

మవునంగా పుస్తకాలు పరచుకొని నిరివాప మీద కూచున్నాడు బాబిగాడు నాలిముచ్చులా.

ఆ మవునం అర్ధాంగీకార మేమిటి ఖర్మ. పూర్ణాంగీకారంగానే తీసుకుంది అన్నపూర్ణ

మర్నాడు ప్రొద్దున్న ఎనిమిదింటికి పెద్దాసుపత్రిలో యస్. జి. వో వింగ్ కి సీసా పుచ్చుకుని తయారయ్యాడు వెంకటనరసయ్య!

'ఓ పి వార్డు'లో చీటీ తీసుకుని డాక్టరుగారి ముందు క్యూలో నిలబడ్డాడు అందులోనుంచి గంటా గంటన్నరకి తెమిలాడు

డాక్టరయితే చీటీవాని ఇచ్చాడుగాని కాంపౌండరు దయాభిక్షకోసం కాచుకోగా, కాచుకోగా గంటా గంటన్నరకి ఆయన కటాక్ష వీక్షణం యీయనమీద పడింది. అతగాడు అటు తిరిగి ఇటు తిరిగి, పల్ఫాగనోడిన్ మాత్రలు లేవని కాస్సేపూ దయాజిన్ మాత్రలులేవని కాస్సేపూ అయిూ వాగిగా నసిగి, కొసకి డాక్టరు రాసిన చీటీతో ఏమీ సంబంధంలేనిదీ, ఏనాడూ ఆసుపత్రిలో తరగనిదీ అయిన రంగు నీళ్ళు కాసిన్ని సీసాలో పోసి సాగనంపాడు.

అసలు క్యూలో అతని టరన్ వచ్చేసరికే పద కొండయింది.

ఇంటికొచ్చి భోంచేసి ఆఫీసు కాయితాల బొత్తి అస్తవ్యస్తంగా ప్యాడ్లులో దూర్చి, ఎర్రరిబ్బన్ ముడేసి క్యారేజీకి అమర్చుకుని సైకిలు విసురుగా తొక్కి ఆఫీసులో అడుగుపెట్టేటప్పటికి పన్నెండయింది.

ఆఫీసంతా కలివిడిగా వుంది. చీడీల ముందు సూపర్నెంటు దొరగారి బాదామీ రంగు ఫియట్ కారు ఆగివుంది. గొంతు మునిగింది! దొరగారు ఆఫీసు కొచ్చేశారు. వెంకటనరసయ్యకి గుండె ఆగినంత పనయింది. ఆర్చి' మీద బోగావిల్లి పువ్వులు డేంజర్ లైట్లల్లే బిగుసుకున్నాయి.

యస్. పి' దొరగారి గదిముందు మడత టోపీ పెట్టుకుని పెయిజెంట్ ఆటెన్షన్ గా నిలబడి వున్నాడు... గార్డు రూం'కి ముందు 'సెన్ట్రి' 'అలర్ట్' గా వున్నాడు.

యస్. పి రూం'లో నుంచీ మేనేజరు కాగితాల 'ప్యాడ్ తో అతి సీరియస్'గా బైటికొస్తూ, ఆఫీసులో అప్పుడే అడుగు పెడుతున్న వెంకట నరసయ్యని చూసి భగుమన్నాడు. ఆయన మొహానం పేలాలు వేగినై. ఆమట్న విరుచుకుని మీదపడ్డాడు నమిలి మింగేదాపున్నంత కోపంలో.

దొరగారు అదిగో ఆ వీరవాసరం లైన్సుపేరు కి సంబంధించిన ఫైలుకోసం గంటనించీ కాచుక్కూచున్నారు. నువ్వేమో విక్కినీలిగి టింగురంగా అంటూ తీరిగ్గా వస్తున్నావు ... ఆ 'ఫైలు' తీసుకుని దొరగారి ముందుకి పద.. ఉందిలే నీ జాతర " అని ఉరిమాడు, తరిమాడు

దొర అసలే చండశాసనుడు; ముక్కోపి. అనుకున్న పని ఆ క్షణం అయిపోవాలి. లేక పోతే పేటకుక్కలా మీదపడి పోతాడంతే.

రాగానే తిన్న సీట్లోకి జారబడ్డాడు వెంకటనరసయ్య. ఆమట్న బీరువా తాళంచెవి ఒకటయితే గుత్తిలోవున్న మరొకదానితో తిప్పి తిప్పి అలసిపోయాడు. ఎంతకీరాదు. ఆఖరికి అసలు తాళంచెవి గుర్తుకొచ్చింది. బీరువా తెరిచి, కావలసిన ఫైలు' ప్రత్యక్షంగా ఒకచోట కుదిమట్టంగా అవుపిస్తుంటే, అది లేనిచోట వకవకా వెతికేస్తున్నాడు ఆయాసపడి ఆపసోపాలుపడిపోతున్నాడు. ఇతగాడు ఎంతకీ ఊడిపడిదేమూ అని మేనేజరు హుటాహుటిని వచ్చేశాడు. వచ్చి- "ఇదిగో ఇదేందటయ్యా ఆ ఫైలూ?" అని వెనకాలనించి వేలుపెట్టిచూపి తీసి చేతికందించాడు.

ఆమట్న దొరగారిముందు వద్దాడు వెంకట నరసయ్య.

అతని మొహాన కత్తివాటుకైనా నెత్తురుచుక్క లేదు. చొక్కా గుండీలు పెట్టుకోలేదు. క్రాపు చెరిగిపోయింది ఫౌన్ టెన్ పెన్' క్లిప్ చేసుకోక చొక్కా జేబూ సిరామయమై వుంది. జుత్తు గుర్రపు జూలల్లే నుదుటిమీద చెమట చిత్తడిలో అతుక్కుపోయింది. 'ఫైలు' తెగ వెతికేశంతో చొక్కా నలిగిపోయింది, వంట్లాం తిరగేసి తొడుక్కున్నట్టు గుర్తు లేనేలేదు.

'బిల్డింగ్స్ క్లర్క్ సార్' అని నిలబడ్డాడు మేనేజరు

సూపర్నెంటు అతనివంక ఒకసారి ఎగాదిగా చూశాడు. లేడి పొదలో నక్కివుంటగా పెద్దపులి వెనకాలనించి వచ్చి వీపు నాకినట్టయి, వొళ్ళంతా జలదరించింది వెంకట నరసయ్యకి. ఇంతవరకూ అతనుదొరగారిముందుకే వెళ్ళలేదు మేనేజరయినా ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళతాడు

కాగితాలమీద సంతకాలు పెడుతున్నాడు యస్ పి.' మధ్యమధ్య సిగరెట్టునుసి 'యాష్ట్రే లో విదుల్చుతున్నాడు. మేనేజరు సంతకమయిన కాగితాన్ని బొత్తిలోంచి తొలిగించి పక్కనే పేపర్ వెయిట్ కింద పెడుతున్నాడు పొందిగ్గా. సీలింగ్ ఫాన్ కింద రెపరెపలాడుతున్న కాగితపు అంచుల్ని బొటనవేలితో నొక్కిపెడుతున్నాడు.

ఉన్నట్టుండి వెంకటనరసయ్యా వంక చూడకుండానే దొర 'వై లేట్? ఎందుకాలస్యమయింది?" అన్నాడు గంభీరంగా. ఆ కంఠస్వరంలో కటుత్వం కాదు ఉన్నది-అధికారం-దర్పం-అవి 'యస్.పి.' హోదాకి అవసరం.

వెంకటనరసయ్యకి వొళ్లు గగుర్పొడిచింది. ఎంతకీ మాట పెగిలిరాదు. నఖశిఖ పర్యంతమూ వొణుకు పుట్టుకొచ్చింది! కాళ్ళల్లో గజగజ - ముచ్చెమటలు పోసినై, దాహం.. దాహం...విపరీతమైన దాహం గొంతు తడారిపోయింది ..దొరగారి టేబిలు మీద గ్లాసులో మంచినీళ్ళు తళతళ లాడుతున్నాయి సీలింగ్ ఫాన్ గాలికి ఫ్లవర్ వేజ్ లో డాలియాలు తటతట లాడుతున్నాయి!

అతని వాలకం బీభత్సంగా వుంది. చెత్త కుండీలోంచీ ఊరపక్క కెళ్ళగించిన పుల్లిస్తరాకలేవుంది మొహం. ఏదోభయం బైటికి రావాలనిన ఊపిరినిపట్టి లోపలికి గుంజేస్తోంది. ఆక్షణం దొరగారి విగ్రహం గది గదంతా ఆక్రమించుకుంది ఇంకేమీ కనిపించలేదు వెంకటనరసయ్యకి.

ఆయన చేతిలో ... అది కలమా? కత్తా? ఆ 'ఫౌన్ టెన్ పాళీ కాగితమ్మీద నడుస్తుంటే, స్టంట్ సినిమా'లో కత్తి 'యుళుక్ యుళుక్' మన్నట్టుంది.

కంఠస్వరం కాస్త పెంచింది, 'వై లేట్ ?" అన్నారు దొరగారు మళ్ళీ, అతనివంక చురుక్కున చూశారీసారి.

"ఫ . ఫ...'ఫైలు దొరకలేదండి" అన్నాడు తట్టన అదీ అసందర్భంగా.

'అసలు ఆఫీసు కి రావడం ఎందుకాలస్యమయ్యింది?" అని అడుగుతున్నారు దొరగారు అని చెవిటాడికి చెప్పినట్టు గట్టిగా అరిచాడు మేనేజరు.

హఠాత్తుగా తెలివొచ్చింది వెంకట నరసయ్యకి. ఆయన అసువుతో గుండె లోతుల్లో ఓ మూల దాక్కున్న పంచప్రాణాలలో ఒకటో అరో ఉలిక్కిపడి లేచింది

ధైర్యం కూడదీసుకుని, "అ...అ... ఆసుపత్రికి వెళ్ళాను సార్" అన్నాడు వెంకట నరసయ్య.

భయమూ, ఉద్రేకమూ ఆవరించినప్పుడు వెంకట నరసయ్యకి నత్తి వస్తుంది.

'వై?- ఎందుకు?"- అని తరవాత ప్రశ్న బాణంలా వచ్చి గుచ్చుకుంది.

ఆమట్న, 'కుర్రకుంక అరిటిపళ్ళు తెగ తిన్నాడు సార్, పాసనాలవుతున్నయ్యండి' అని నిజం తోసుకొచ్చేస్తోంది లోపల్నించీ. ఆ తరవాత, "అన్ని అరిటి పళ్ళెక్కడివీ?" అన్న ప్రశ్న వుదయిస్తుందే అన్న ఆలోచనా పాలోచనా అసలు పని చెయ్యలేదు లోపల

మెదడు, ఆగిపోయిన గడియారమల్లే కొట్టుకోవడం మానుకుంది.

అంతలో దొరగారే అందుకున్నారు.

'ఏం? చక్కరకేళీలు తెగ తిన్నావా?" అన్నారు దొరగారు కొంటెగా. ఆయన సరదార్ కటింగ్ మీసకట్టులోనించి ఒక చిన్న వెటకారపు నవ్వు కొరడా కొసలా తళుక్కుమంది


ఇందాకటినించీ సరేసరి ఆసుపత్రి కెందుకు వెళ్ళావూ అన్న ప్రశ్నకి సమాధానం అల్లుకొంటూ కూచున్నాడు తను. నిజం చెబితే కొంపలంటుకుంటాయి అబద్ధం టయిము తీసుకుంటుంది!

అది అలా వుండగా___

అరిటిపళ్ళగెల

ఈయన కెలా తెలిసింది?

కదిపిన తేనెపట్టుమీద తేనె టీగలల్లే ఆలోచనలు



అఖిలభారత కాంగ్రెస్ మహాసభ ముగిసి, మహానాయకులు కేంద్ర రాష్ట్రమంత్రులతోసహా అంతా బయటికివస్తున్నారు ఒక గుజరాతీ ప్రేక్షకుడు ఎదురువచ్చి "మీరంతా గాంధీగారికి ఎంతో ఋణపడి వున్నారు" అన్నాడు. 'ఎబ్బే! మేం గాంధీగారినుంచి ఏమీతీసుకోలేదు – తీసుకున్నా మా దగ్గర వుంచుకోలేదు" అన్నారు అందరి తరఫునా అధ్యక్షులవారు.

అమ్మని రేసనై లోపల. ఓపట్టాన అలివికి రావటం లేదు. నడుస్తూ నడుస్తూవున్న బండి బోల్తా కొట్టినట్టు యింది వెంకటనరసయ్యకి

ఏమని సమాధాన మివ్వాలి? అసలు సమాధా మివ్వాలా తను?

మేనేజరు కినుకన్నూవ నవ్వి జేబురుమాలు నోటి కడ్డం పెట్టుకున్నాడు.

అసలు ఈ కుమ్మరాం తెచ్చిపెట్టింది ఈయన.

వెంకట నరసయ్య ఆలోచనలు సందులూ, గొందులూ పట్టినై

'లేట్ పర్మిషన్‌కి అప్లయి చేశావా?' అని యస్. పి. మేనేజర్నడిగాడు.

'నోసార్' అని మెదలకుండా ఊరుకున్నాడు మేనేజర్.

వై?' అని మళ్ళీ సీరియస్సయిపోయాడు దొర కాగితాలమీద సంతకాలు పెడుతూనే.

వెంకటనరసయ్యకి మళ్ళీ ప్రాణమ్మీదకొచ్చింది

ఆ ప్రశ్న తనది. తను సమాధానమివ్వాలి

అవును తను 'లేట్ పర్మిషన్'కి చీటీ పంప లేదు మేనేజరుకి.

ఎందుకు పంపలేదు? ఏదో కారణముండాలి.

జ్ఞాపకం తెచ్చుకుందామంటే భయాలు మన స్సులోగాడిద గత్తరగా మూగి ఆలోచన కెడమియ్య లేదు.

దాహం... దాహం ఇంత విపరీతమైన దాహం కాలేదు... గొంతు ఆర్చుకపోతోంది. లోపల మంచీ... దొరగారి టేబిలుమీద గ్లాసులో నీళ్ళు ..

పెదిమలు సన్నగా తడుపుకున్నాడు వెంకట నరసయ్య.

ఈ ఆపరేషన్ ముగింపుకి తెద్దామని నీక తాసరం 'ఫైలు దొరగారి ముందుంచాడు మేనే జరు.

'ఫైలు' ఒక పరసా వాయా లేకుండావుంది. పేజీలు 'నంబర్' చెయ్యలేదు .. పైన రేపర్ లేదు. ఉన్నపాటున అర్జంటుగా తీసుకొచ్చి దాఖలు చెయ్యాలిసి వచ్చెను. ఫైలంతా చిందరవందరగా వుంది.

అయిష్టంగా దాన్ని అటూ యిటూ తిప్పుతూనే చిటపటలాడాడు యస్.పి.' విసుగు తలకెక్కింది. తిన్ను వాచీ చూసుకున్నాడు. ఒంటిగంటయింది. రాత్రి ఆఫీసర్స్ క్లబ్బులో రెండు గంటలదాకా 'బిలియర్డ్స్' ఆడారు దొరగారు. అంచిపైపూ వివ్రదవేళా మించిపోయినై. ఆమట్ని మొహం చిందుకొంటూ ఫైలు విసురుగా వెంకటనరసయ్య మొహమ్మీదకొట్టి కాలింగ్‌బెల్'నొక్కి, 'డ్రైవర్ని పిలవమని 'ఆర్డరి'కి చెప్పి వరండాలోకి వెళ్ళి పోయాడు యస్.పి. అక్కడ నిల్చుని కాళు విశంగా పెట్టి ఒక చెయ్యి ప్యాంట్ జేబులోదూర్చి రెండోచేత్తో పేకబెత్తం గిర్రున తిప్పుకొంటూ 'జానీ' అని పిలిచారు. నిదరమాను చెట్లకింద ఉడతల్ని పట్టుకుంటున్న 'డేన్' కుక్క ఉరామున మీద వచ్చేసి దొరగారి వెనకాతలే ఫియట్ కారు'లో దూకింది కారు తుర్రుమంది. బోనెట్ మీద సింగపూర్ నూరు వరహాల గుత్తులు నెత్తుటి జీరలల్లే నిగనిగలాడినై.

"లోపలికి తగలడు" అని ఆఫీసుకి దారి తీశాడు మేనేజరు. వెంకట నరసయ్య గంగిగోవులా వెనకాతల నడిచాడు. యస్.పి దొరగారి చిమచిమ లయినై, ఇహను ఈయన చిటపటలు

'లేట్ పర్మిషన్ పెట్టొద్దరే' గద్దించాడు మేనేజరు.

'అ ... తప్పులో ఉండిపోయానండి"

ఇప్పటి జ్ఞాపకానికొచ్చింది సంజాయిషీ.

*  *  *

సాయంత్రం అయిదున్నరకి 'యస్ పి.' ఆఫీసర్స్ క్లబ్‌లో టెన్నిస్ ఆడుతున్నాడు.

వంకని కారాలూ మిరియాలూ నూరుతూనే వున్నాడు.

బయల్దేరి వెళ్ళాడు వెంకటనరసయ్య క్లబ్బు' వెన కాల వుంది టెన్నిస్‌కోర్టు. కోర్టు కిరువైపులా ఆర్కేడియా. క్రోటన్స్ మొక్కలు నిటారుగా చూపిస్తున్నట్టుగా వున్నాయి. పచ్చంగా ఏపుగా పెరిగిన గుండ్రని ఇటిక కట్టడం పందిరి యాల మధ్య తూజా సిడార్ మొక్కల్ని అందంగా కత్తిరించి పెంచారు. ఆ మొక్కలన్నీ పచ్చకోకలు కట్టుకున్న పడుచు పిల్లల్లే టెన్నిస్ ఆట తిలకిస్తున్నాయి ... వారానికిరెండుసార్లు




క్లబ్ టి.వి.వా. దగ్గర్నే

అర్జంటు' కాగితమొకటి పెద్ద ఆఫీస్‌నోట్ పెట్టి తయారుచేశాడు వెంకటనరసయ్య. ఫైలు'కి జెండా లెక్కడెక్కడ పిన్ చెయ్యాలో అక్కడ పిన్' చేసి, పొందిగ్గా పేజీలన్నీ అమర్చి అర్జంటు స్లిప్పు ఫైలు మొదట్లో గుండు పిన్నుతో గుచ్చి రెడీ చేశాడు.

ఫైలు' స్వయంగా పట్టుకెళ్ళి దొర సంతకం చేయించుకుని రమ్మని వెంకట నరసయ్యని పుర మాయించాడు మేనేజరు. ఆర్డర్లీ కిచ్చి పంపవచ్చును. సాధారణంగా జరిగే తంతది కాని మేనేజరు కావా లని తనని దొరముందుకి తరుముతున్నాడు మళ్ళీ

మొన్నమొన్న ఆఫీసులో జరిగిన గందర గోళంతోనే ప్రాణం సగం చచ్చివున్నాడు వెంకట నరసయ్య.

సందేహంలేదు. ఆరిటాకుల్లాగెల వీరభద్రుడి చాత పంపించింది ఈ మేనేజరే అయివుంటాడు. వీరభద్రుణ్ణి తనెప్పుడూ కలవందే అసలు

ఏ క్లార్కూ దొరగారి దగ్గరికి వెళ్ళటం ఇష్ట పడడు మేనేజరికి. ఇప్పుడు పనిగట్టుకొని తనని తోసి పంపిస్తున్నాడు బలిపీఠమ్మీదకి.

ఈ కుంభకోణ మంతా మేనేజర్లోనే వుంది మొన్నటినించీ మేనేజరు తనమీద ఏదో ఒక

ఐదు లందిస్తున్నాయి

ఈ అందాలేవీ వెంకటనరసయ్య మీద పని చెయ్యలేదు.

యస్.పి. దొరగారు టెన్నిస్ ఆడుతున్నారు. తెల్లని షార్ట్, తెల్లని బనీను తెల్లని కేన్వాస్ షూ వేసు కున్నాడు మణికట్టుకి 'స్పోర్ట్సు'గా కర్చీఫ్ కట్టు కున్నాడు.

గ్రీక్ శిల్పంలాంటి విగ్రహం బంతికోసం ఆయన రాకెట్' విసిరినప్పుడల్లా పద్దపులి వంటి వెన్ను పై కెగిరిపడుతుంది వెంకటనరసయ్యకి.

కోయ్' కేవలగా, తీగెలు గోపలగా ప్లాస్టిక్ కేన గార్డెన్ ఛెయిర్స్‌లో సబ్‌జడ్జీ'గారు 'పి. టి ఆవో గారూ యస్ ఇ గారూ తాపీగా కూచుని సెట్టు ఎప్పుడవుతుందా, ఎప్పుడు టర్న్' వస్తుందా అని ఎదురుచూస్తున్నారు. వారంతా ఆఫీసర్స్ క్లబ్బు సభ్యులు.

సెట్టు పూర్తికాగానే, 'స్కోర్‌బోర్డు వంక ఒకసారి విజయగర్వంగా చూచుకుని యస్.పి. దొరగారు కాగితం సంతకం చేసేందుకు వచ్చారు.

అర్జంటు కాయితమయితే ఎక్కడ, ఏ స్టేజీలో వున్నా యస్. పి. దొర సంతకం చేసేస్తాడు.

ఒక చేత్తో బోయ్ అందించిన కోకా-కోలా'

(మిగతా 48 వ పేజీలో)

# స్వీకారం

**జీవితాలు**
(నాటిక)
రచన [illegible]
వెల : రు. 1-50

* * *

**పశ్చాత్తాపం**
(నాటిక)
రచన : విట్టల శత్రుఘ్నరావు
వెల : రు. 1-25

* * *

**ప్రజారాజ్యం**
(నాటిక)
రచన : పి. బి. శామ్యూల్
వెల . రు 1-25

**సమిధ** (నాటిక)
రచన :
ఆచార్య చింతపల్లి హనుమంతరావు
వెల :- రు. 1.25

* * *

**దేశదిమ్మరి** (నాటిక)
రచన :
పొట్లూరి నాగేశ్వరరావు
వెల . రు. 1 25
పై ప్రతులకు
ఉదయ సాహితీ పబ్లికేషన్స్
మహంతిపురం, విజయవాడ-1

* * *

**వాడిన మల్లెలు**
(మరికొన్ని కథల సంపుటి)
రచయిత సొదుం జయరాం
వెల : రు. 2-00
ప్రచురణ : నవసాహితీ పబ్లికేషన్స్
ప్రొద్దుటూరు.

* * * *

**సాధన** (నాటిక)
బీసెట్టి లక్ష్మణరావు
వెల . ఒక రూపాయి ఏబదిపైసలు
ప్రతులకు : విజయదుర్గా పబ్లికేషన్స్,
మల్లిఖార్జునపేట : విజయవాడ-1

* * *

**చిత్రజల్లు-స్వాతివాన**
(గేయకవితా సంపుటి)
రచన : సుపాణి
వెల : ఒక రూపాయి
ప్రతులకు :
శ్రీ బాలగంగాధరతిలక్ ప్రచురణాలయం
మెంటేపూడి
వయా : శృంగవృక్షం (ప. గో. జిల్లా)

(42 వ పేజీ తరువాయి)

సిప్ చేస్తూ ఒక చేత్తో పేనా అందుకుని కాగితంలో సంతకంచేసి బిల్డింగ్స్ లెడ్జర్‌లో ఎంట్రీ చేశాడు సూపర్నెంటు దొర

ఆ రిజిస్టరు అట్టమీద "బిల్డింగ్స్ లెడ్జర్" అని వ్రాసివుంది. దానితో కొంప మునిగింది అది పరికాయించి చూశాడు సి. టి వొ. చూచి, 'మీ బిల్డింగ్స్ క్లార్కా?' అని వెంకటనరసయ్య వంక ఎగాదిగా చూశాడు.

'యస్ యస్ అంటూనే సంతకం ముగించాడు యస్. పి.

వెంకటనరసయ్య వెళ్ళిపోతుంటే యస్ పి సి టి వో ఇద్దరూ ఏదో అంతరంగికంగా మాట్లాడుకున్నారు కాన్సేపు పక్కనించి గోల్డ్ స్పాట్ గడ గడ త్రాగుతూ సబ్‌జడ్జి పాథీగారు వచ్చి కలవనూ, ఆసుట్ను ఆ ముగ్గురూ తనవంక తేరిమాస్తూ 'అలాగా" అన ట్టు తలలు పంకిస్తూ సీరియస్‌గా నిలబడిపోనూ, వెనక్కి తిరిగి చూడ నక్కర్లేకుండానే గమనించాడు వెంకటనరసయ్య. వాళ్ళ చూపులు చురుచురుక్కుమని వెన్ను పూసంటా తేళ్ళూ జెర్రులై తెగ ప్రాకినై.

వీళ్ళందరికీ తన ఇంట్లో చక్కెరకేళీలు దిగినట్టు తెలిసిపోయిందా?

లేకపోతే తను ఏమంత ఘనతవహించిన పెద మనిషని వాళ్ళంతా తనవంక అలా మిర్రిమిర్రి చూస్తారు?


ఏమో దిక్కుమాలినగోల ఈ ఆఫీసర్లందరి బంగళాలన్నీ తన యింటికి వచ్చే తోవనే వున్నాయి ఆ తలమాసినవాడు అరటిపళ్ళగెల పుచ్చుకుని ఆవక్క వీధులన్నీ తిప్పుతూ చాకలు చేస్తూ పోయివుంటాడు. అన్నపూర్ణ చెప్పనే చెప్పింది. మనపేరు ఈ చుట్టుపక్కల గములుకంపు గొడుతున్నదండోయని.

నిజానికి ఆ బంగళాలన్నింటికి ఇలాంటి సప్లయిలు ఏనుకి, చూరునీళ్ళవతు? ఆ మహనీయులంతా అందుకో ఉలిక్కిపడ వలసింది అంతగాలేదు నిజానికి. అయితే ఒక చిన్న గుమాస్తాకి ఇట్లాంటి నజరానా సరఫరా అవుతోందంటే చెప్పుకోదగ్గ నకిలీ వ్యవహారమేను 'ఒబ్లిగా' తెలిసిపోతున్నది కాబట్టి, సహించరాని నేరమేను!

అందులోనూ అంతపెద్దగెల! రావణాసైజులో అందరికళ్ళకీ కన్పిస్తుండెను!

* * *

బాబిగాడు మందుకోసం ధర్మాసుపత్రులుపట్టుకున్నాలో నించి బైటపడి, అరఖురీళ్ళు దొరకబుచ్చుకుని, కొంపలో అడుగు పెట్టాలంటే, ఈ లోగా, అక్కడ ఉద్యోగంకాస్తా ఊగిసలాడి ఊడిచక్కాబోయేలా వుంది. అంచేత ప్రైవేటుడాక్టర్ని పెట్టి పానరాలు కట్టించేసరికి గిర్రున పదిహేను రోజులు తిరిగి పోయినై. డాక్టరు యాభై రూపాయలకు మాత్రమే బిలు చేశాడు



(సశేషం)





Edited, Printed and Published by Maddukuri Chandrasekhara Rao at Swatantra Art Printers, Vijayawada

(గతసంచిక తరువాయి)

బిల్లుచూచి గుడ్లు వెళ్ళుకొచ్చినై వెంకట నరసయ్యకి.

ఈ అరటిపళ్ళ గెలతో తన ఇంట్లో శనిగాడు అడుగు పెట్టినట్టున్నాడు!

# అరటిపళ్ళగెల



## కొనకళ్ల వెంకటరత్నం

బాబిగాడు ‘ఫస్టుఫారం’ వెలగ బెడుతున్నాడు.

వాడు చదువుతున్నది ఒక ‘కమిటీస్కూలు’లో. ఆ కమిటీలో పెరిగిపోయిన రాజకీయ కల్లోలాల మూలంగా ఆ మధ్య హైస్కూలు ఫండ్సు గలిబిలియా అయినై. ‘ఫండ్సు’ గలిబిలియా అయిన మూలాన రాజకీయాలు పెరిగిపోయినయ్యో మరి! ‘కరెస్పాండెంటు’ కాజేశాడని ‘ప్రెసిడెంటూ’, ప్రెసిడెంటు మిక్కిలిగా కాజేశాడని కరెస్పాండెంటూ ఆరోపణలు చేసుకొంటూ ఒకరిమీద ఒకరు అస్త్రాలు ప్రయోగించుకొంటూ, ఆ సంకుల సమరంలో కడపటికి కోర్టుకెక్కారు. మేష్టర్లకి జీతాలు నెలల తరబడి పుట్టక, ఆ ఆక్కసంతా పాఠాలు ఎగ వెయ్యడంలో తీర్చుకుంటున్నారు దరిమిలా గవర్నమెంటు ఆ స్కూలు వ్యవహారాలు చేజిక్కించుకుని, మేష్టర్లకి జీతాలు చెల్లించే బాధ్యత తన భుజస్కంధాల మీదకి తీసుకుంది. దాంతో కాస్త చురుకుపుట్టి మిగిలిపోయిన పోర్షన్లు మార్నింగ్ క్లాసులు పెట్టి, ఈవినింగ్ క్లాసులు పెట్టి చకచక ‘మెయిల్ స్పీడు’లో చెప్పుకుపోతూ, ఎలాగో అలా ‘కోర్సు పూర్తయిందనిపించు’కుంటున్నారు మేష్టర్లు.

పరీక్షలు చూడబోతే నెలా పదిరోజులున్నాయి. గడిచిన పదిహేను రోజులలోనూ అన్ని ‘సబ్జక్టు’లలోనూ, ముఖ్యమైన పాఠాలెన్నో ఊదరగొట్టి పారేశారు ‘మేష్టర్లు’. ఆ పదిహేను రోజులూ బాబిగాడు ‘స్కూలి’కి వెళ్ళలేదు.

దానాదీనా, వాడికి ట్యూషను అరేంజి చెయ్యాలి వచ్చింది.

ప్రాణమ్మీదకి వచ్చిన కేసు కాబట్టి వందా యాభై డిమాండు చేశాడు మేష్టరు.

పెద్ద పరీక్షలో మార్కులు వేసి పైకి నెట్టేసే ఆయనే కాబట్టి, అది ట్యూషన్ ఫీ అనుకోక తరవాత కుర్రకుంకని ప్యాస్ చేసి పై క్లాసుకి వేసేందుకు ప్రతిఫలం కింద లెక్క పెట్టుకొని, ఉభయతః పనిచేస్తుందని...ఆ మొత్తం జి. పి. ఫండులోనించీ విత్‌డ్రా చేసి బిళ్ళ కుడుముల్లే చెల్లించాడు వెంకటనరసయ్య.

ఒకసారి కంట్రాక్టరు వీరభద్రుడు తారసిల్లాడు రోడ్డుమీద. పట్టుకుని దులిపేశాడు వెంకటనరసయ్య. కాని ఏమి లాభం? జరగాలసిన ప్రమాదమేమో జరిగిపోయింది! ‘నువ్వేమో ఒక త్రాష్టుడి కప్పగించావు గెల...ఆ కింకరుడేమో నీ పేరూ నా పేరూ కలగలిపి ప్రచారం చేసుకుంటూపోయాడు. అసలు నిన్ను గెల ఎవరు పంపమన్నారు నాకు?” అని నిగ్గదీశాడు వెంకటనరసయ్య.

వీరభద్రుడూ చాలాసేపు నొచ్చుకున్నాడు జరిగిందానికి.

ఇందులో నారడి తప్పు అంతగా కనిపించదు. ఈ వెంకటనరసయ్య ఒక వస్మరంతి ఆయన ఇల్లు ఊరూ, వాడా వాడిబు చేసుకొంటూ పోతేనే గాని ఎలా తెలుసుకోగలడు ఎవడేనా? వాడి డ్యూటీ వాడు చేశాడు పాపం!

అయినా తను ఎంతమందిని కట్టుకోవడం లేదూ? ఈ వెంకట నరసయ్యా, ఈ డి.పి. వో మేనేజరూ ఏదో చిల్లరమేశం కింద లెక్క తగితే వీళ్ళు తినేదెంత వీళ్ళ పొట్టలెంత, ‘పి డబ్ల్యు డి వగయిరా గోదాముల్లాంటి పొట్టలున్నాయి పైన మేసేందుకు. వెధవ చిన్న అరటిపళ్ళగెల హరాయించుకోలేక పోతున్నాడీ వెంకట నరసయ్య!

వీరభద్రుడు పెదిమ విరిచాడు ... ఏదో జరిగి పోయింది

ఇకపోతే ఆఫీసులో కాస్తాకూస్తా చెయ్యి తడి చేసుకునే లలితకళలో మెళకువ [illegible] కున్న ఇద్దరు ముగ్గురు గుమాస్తాలు. ‘వీడూ మన మందలో కలుస్తున్నాడన్నమాట’ అని ముసిముసిగా నవ్వుకున్నారు...దొంగకి తోడు కావాలి!

అందాకా లోపలి సంపాదకాలు బైట పడక దొరలల్లే పోజులిస్తున్న కొందరు గుమాస్తాలు, ‘కల్ల పనికి కాంటులు మెండు’ అని గుసగుసలు పోయారు.


‘బిల్లింగుల సీటు కోసం అంగలార్చి, అది అన్యాక్రాంతమయిపోగా అక్కసు పట్టలేని కొందరు, “పంజరంలో కాకిని పెడితే పంచమస్వరం వినిపిస్తుందిట్రా!” అని దొంగలు కారుస్తూ దుష్ప్రచారానికి దిగారు.

అప్పుడప్పుడు ఇద్దరు ముగ్గురు గుమాస్తాలు కలిసి మాట్లాడుకుంటుండగా తను దగ్గరికి వస్తే సంభాషణకి ‘బ్రేక్’ పడుతోంది.

వెంకటనరసయ్యకి ఈ వాతావరణం దుర్భరంగా వుంది.

దానితో ఎవరేమి మాట్లాడుకుంటున్నా తనని గురించే అన్న అనుమానం కెలుకుతోంది లోపల. బూడిదగుమ్మడికాయల దొంగంటే భుజాలు తడుముకునే మనస్తత్వం వచ్చేసిందతనికి.

## నింగిలో ఊహలు



ఫొటో కె. పి. ఎ. స్వామి

వానికితోడు మేనేజరు సందుదొరికింది గదాఅని తనొక మహా పతివ్రతలా పెహర్పాలిటు పోతు న్నాడు మాటిమాటికీ కొర కొర లాడుతున్నాడు పిల్లిమీదపెట్టి ఎలుకమీదపెట్టి మాటీపోటీ మాటలం టున్నాడు.

మేనేజరు

ఈ మేనేజరు

ఒక చెంపదెబ్బ గుట్టుచప్పుడు కాకుండా ఈ వీరభద్రుడి దగ్గర్నుంచే వందలు వందలు గుంజేస్తో వెంకటనరసయ్యకి చాతగాని కోపం ఖర్చు పెట్టేందుకు వీలుగాని కోపం కళపెళ మంటోంది లోపల

గుమస్తాలు నలుగురి మధ్యా ఒకనాడు వెంకట నరసయ్యని పట్టుకుని ఝాడించేశాడు మేనేజరు —

ఇదేమి అన్యాయమయ్యా పాతికేళ్ళ సర్వీ సుండి నాకు - ఇంత అల్లరి ఏనాడయినా జరిగిందా? నా చ మొన్నటికి మొన్నదొర నన్ను మోహం వాచేటట్టు చివాట్లు పెట్టారు అతి వినాయితీపరుడని సెలెక్ట్ చేశావే బిల్డింగుల సీటు కేతన్ని ఇంత కన్న బుద్ధిమంతుడు దొరకలేదా నీకు? అని నీళ్ళు నమిలి చక్కా వచ్చాను ఏమి చెయ్యను అయినా అంతబరితెగి పోగూడదయ్యా మరి ఎవరు చెప్పారో ఎంతమంది చెప్పారోను దొరగారికి రిమార్కులమీద రిమార్కులు పెట్టెలూ బుట్టలూ తీసుకు రావడం దింపడం పోవడం అవ్వే దినమంచి వలి తెల్లవార్లూ దొంగిలించినట్టుంది ఏ వరసమస్తే

ఛాన్సు దొరికింది గదాని ధాష్టీకంతెగ ఒకటే దాహమా? విరదాహం —

చేస్తున్న పొడి సంతకాలావి పేశా ఇన్క్ స్టాండులో వుంచి కళ్ళజోడు చేత్తో పట్టుకుని కుర్చీకి జారగిలబడి తను ఆశ్చర్యంలో మునిగి పోతూ చూస్తూవున్న గుమస్తాలందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తి వదిలిపెట్టాడు మేనేజరు.

వెంకట నర్సయ్యకి నోట మాటరాలేదు

ఈ అవమానాన్ని మేనేజరు అక్షరాలా నమ్ముతున్నాడా?

వినాడికి తన నిర్దోషిత్వం పూరాగా తెలియన్ని ఆసామీ ఆఫీసులో ఎవరేనా వుంటే అది మేనే జొక్కడేను అలాంటి మేనేజరు తనమీద. ఇంత అభాండం వేస్తాడా అదీ రోపాయికారీగా చాటునా మాటునా కాదు ఎదిగా నలుగురి లోనా

అంతా కొత్తగా వుంది ప్రపంచం

అరిటిపళ్ళ కథ తరవాత ఏ రికార్డు మీద ఏమి పడుకు పోతున్నా. బిల్డింగుల గుమస్తా వెంకట నరసయ్యగారికని వారికి ఎదిపోయిందేమో తన పేటలో

లేనిపోని కుమ్మరాం వచ్చిపడింది

• • •

ఈ నీలాపనింద వొదిలించుకునేదెలాగా అని పట్టుకుంది వెంకటనరసయ్యకి

ఇలాకాదని ఒకనాడు రాత్రి భోంచేసి చొక్కా లుంగీ వేసుకుని మావయ్యగారి మల్లన వీధిలో టి.యం. గుమస్తా కురంగేశ్వరుడు ఇంటికి వెళ్లారు వెంకటనరసయ్య

జబ్బులు కాకేదామని ఎలక్ట్రిక్ పోల్ ఎక్కుతున్నాడొక కుర్రకుంక తస్సావురా నీ దుంపతెగా" అనబోయి నాకెందుకూ అను కున్నారు వెంకటనరసయ్య

ఎక్కడయింట్లో సైన్సు పారం చదువుకున్నా డొక విద్యార్థి ప్యాసవు నాయనా గుమస్తా బీదన్న గారి నరసిగారు వెంకట నరసయ్య

అప్పుడే భోంచేసి వరండాలో వాలుకుర్చీమీద పడుకుని తమలపాకులు నములుకొంటూ పేపరు చూచుకుంటున్నారు కురంగేశ్వరుడు అలంకారం రత్నంగావును గచ్చునేలమీద పాపాను పెట్టుకుని యాలక్కాయలు వొలిచి పెదిమిటకందిస్తోంది

అల్లంతదూరాన రోడ్డుమీద వెంకటనరసయ్యని చూచి గుర్తుపట్టాడు గావును శారదమ్మని చెయ్య వూపుతూ తప్పుకోమని పెళ్ళానికి సైగ చేశారు. ఆవిడ గబగబలేచి లోపలికివెళ్ళిపోతూ ఎవరదీ' అని పెదిమిటవిని వింపాదిగా అడిగి తెలుసుకుని ఓహో ఆయనా అన్నట్టు కళ్ళు పెద్దవిచేసి గేటు తీసుకొని లోపలికి వస్తున్న వెంకటనరసయ్య వంక చురుక్కున చూసింది

వీడు తన అరటిపళ్ళ కథ యావత్తూ తన అర్ధాంగికి ఆదివరకే వర్ణించి చెప్పి వుంటాడు బహుశా

అని అనుమానం పోకగానే లోపల సగం లిక్క చచ్చిపోయింది వెంకటనరసయ్యకి

చేతులు జవ జవ లాడుతున్న కొయ్య కుర్చీ ఒకటి చూపించి కూచోమని ఉరికిరాదు మహా త్ములు అని ఒక వెకిలి నవ్వు నవ్వారు కురం గేశ్వరుడు

జరిగిన ఉదంతం పొంతంగా పూసగుచ్చినట్టు చెప్పి - ఇదిరా - మేనేజరాడుతున్న నాగోరం' అని ముగించారు వెంకటనరసయ్య

కురంగేశ్వరుడు ఒక చెంపలంచి పేపరు చూస్తున్నట్టు అభినయిస్తున్నాడే గాని అంతసేపు

వెంకటనరసయ్య కథనంలో డొల్ల ఎంతున్నదీ తేరిజా వేసి చూసుకుంటున్నారు

అంతా విని —

"అయితే మేనేజరు వనిగట్టుకుని పాపం నిన్ను అల్లరిపెడదామని అరిటిపళ్ళ గెల మీ ఇంటికి పంపారంటావు నీకేమీ తెలీదు పాపం ఒరేయ్ - అబద్ధమాడితే గోడకట్టినట్టుండాలిరా తడిక అడ్డం పెట్టకు" అని ఎక పకమని నవ్వాడు కురంగేశ్వరుడు. అతని చిన్న బొజ్జ తోడుకున్న పెరుగు ముంతలా వాలుకుర్చీలో అదిరదిరిపడింది

వెంకటనరసయ్య కురంగేశ్వరుడి పక్కకి కుర్చీ జరుపుకుని - అదికాదు గురూ . అసలా కంట్రాక్టరు వీరభద్రుణ్ణి ఎరగనే ఎరగనురా నేను వాడితో ఎరిపయమ్మాట అలా వుంచి మొగమెరిక సబుతం లేదు నాకు ఖర్మ . అని పెయ్యి విధాల చెప్పి చూశాడు

అతన్ని నమ్మించలేకపోయాడు సరిగదా నమ్మించాలని తను చేసిన ప్రయత్నాలన్నీ వ్యర్థ ప్రయత్నాలై తనకే హాస్యాస్పదంగా అనుపించినై

"ఒరే - వెంకులూ - వెజిటేరియను మాంసం తినొద్దనను తిను లౌకికలు మెళ్ళో వేసుకోకు మీ అదే నేను చెప్పేది అంటారు కురంగేశ్వరుడు

వెంకటనరసయ్యకి భద్రున కోపం వచ్చేసింది కాని తమాయించుకున్నాడు

తరువాత సరాసరి కృష్ణదేవరాయల వీధిలో బి ఆర్ గుమస్తా సూర్యనారాయణ ఇంటికి వెళ్లాడు వెంకటనరసయ్య.

- వాడు అరిటి పళ్ళేమిటి? అల్లరేమిటి అని ఆ వృత్తాంతం తనకి కించిత్తూ తెలియనట్టు ఏమి గెల చక్కెరకేళీ లా కర్పూర చక్కెరకేళీలా? ఏ మాత్రమున్నాయేమిటి గెలలో? పళ్ళు ఉరువైనవేనా అని గుచ్చి గుచ్చి అడ్డ ప్రశ్నలు వేసి అరాలడిగి వెంకటనరసయ్య నోటంటానే కథ అంతా రాబట్టి ఆ తరువాత అతని మొర విన్నాడు

విని —

ఓరి వెర్రి నాగమ్మా ఇప్పుడు అరిటిపళ్ళ గెల నువ్వే తెప్పించుకున్నావా? మేనేజరే పురమాయించి పంపారా? అన్న మీ మాంస వాదిలేయి .. ఇలాంటి నకిలి చూశావూ చిల్లరగా సాగిస్తే ఇదీ చిక్కు కొట్టెయ్యదలుచుకున్నావా. రెండు చేతులా లోవెయ్యి - ప్రతం చెడ్డా ఫలం దక్కుతుంది. పాపమనేది వుంది చూశావూ హెచ్చు ప్రమాణంలో పెద్ద మొత్తున ఆచరిస్తేనా అరంగుళం పంచని కరెప్పి నోట్లలో కుదించవచ్చును. గవర్నమెంటు చక్కా నాలుగు గోడలమధ్యా మూడోకంటి వాడికి తెలీకుండా చేతులు మార్పిడి జరుగుతుంది ఆ పాపమే దాస్తుంది. చిన్నమొత్తున సంకల్పిస్తేనా అరటిపళ్ళ గెలల క్రిందా చింతపండు బుట్టలక్రిందా తమలపాకు మోదలక్రిందా రావణా సైజులో ప్రత్యక్షమై నలుగురు కళ్ళల్లోనూ పడి నానా అభాసూ అవుతుంది సింహం ఏనుగు కుంభస్థలం బద్దలు గొడుతుందిగాని ఎంత ఆకలయినా పూరి మెయ్యదులా వూరి అయినా వొరేయ్ నిన్ను ఎంచి

# సీటీలో క్రీడలు



ఫొటో : కె బి ఎ స్వామి

ఎంచి బిల్డింగుల సీట్లో కేస్తే అరటిపళ్ళ గెలట్రా నువ్వు తెప్పించుకునేది? అవంతీలాటి కలవాడి నెత్తిన అక్షంతలు వేస్తే అవతలికిపోయి నోట్లో వేసుకున్నాట్ట ఈ ధోరణిగా ఉపన్యాసవేదికమీద వున్నట్లు ఊహించుకుని ఊక దంపుడుగా పేలేస్తున్నాడు సూర్యం.

వెంకట నరసయ్యకి రాజనమెక్కినై రకరకాల ఆర్గ్యుమెంట్లు చేశాడు.

కాని నమ్మడే

"నేను ఇలాంటి బురదలో అడుగుపెట్టగా చూశావుట్రా ఎన్నడేనా?" వెంకట నరసయ్యకి వాళ్ళు మండుకొచ్చి సీరియస్సయి పోయాడు

అది గమనించి సూర్యం తన ఉపన్యాసానికి కళ్ళెం వెనక్కిలాగి - అలవాటు లేని అవుపోసనం చెయ్యబోతే మీసాలు తెగకాలేను శాస్త్రి అని ఓరకంట చూస్తూ లోపలికి వెళ్ళిపోయాడు

తరవాత ఆఫీసులో తనని అల్లరి పట్టిస్తున్న గుమాస్తాలందరి దగ్గరికి వెళ్ళి ఇదీ కథ అని తని కీలుగా చెప్పాడు

అసిస్టెంటు జీతాల గుమాస్తా రామేశం దగ్గరికి వెళ్ళాడు రామేశం పాటుభేతగాని వాడు కాని మాటలకి మొనగాడు

ఆ కంట్రాక్టర్ని నే నసలా ఎరగనే ఎరగనురా బాబూ అరిటిపళ్ళ గెల అడగనేలేదు నేను "అని మొహంలో మొహం పెట్టి నొక్కి నొక్కి చెప్పాడు వెంకటనరసయ్య

"ఉత్త పుణ్యానికి పలుగురి నోళ్ళలోనూ పడిపోయాను అని బడి బడి దుఃఖాలు పోగించాడు కూడా

అలాగా పాపం అని నోరు వెళ్ళబెట్టాడు రామేశం.

వాడి నోరు మాట్లాడుతుంటే నొసలు వెక్కిరిస్తోంది అసలు వాడు వింటున్న ధోరణిలోనే వెటకారం కొట్టొచ్చినట్టు తొంగి చూస్తున్నాడు!

కిష్టిగాడికి కిష్టిగాడు—

"పాపం - శాన్నాళ్ళు మడిగట్టుకుని కూచన్నారాయిరి. అపురు ఆపురుమంటూ వున్నారు. అశపడి ఆరు లంఖణాలు చేస్తే ఆ రోజా జొన్న మెతుకేనట్రా? ఇంతాజేసి అరిటిసెళ్ళ గెలా? హూతోస్మి" అని రాని తుమ్ము అభినయించాడు.

"అయితే నేను గెల పంపమన్నానంటావా?" అని ఎగిరిపడ్డాడు వెంకటనరసయ్య. పెద్ద గొడవయింది

"పోరాని చోట్లకిపోతే రారాని ఇబ్బందులు రాకమానవురా నాయనా" అన్నాడు రాయప్ప. ఆ మంత్రసానిపనికి వప్పుకున్న తరవాత బిడ్డవచ్చినా పట్టాలిట గడ్డవచ్చినా పట్టాలిట. వాగేవటూ ఉండాలె, వాతపెట్టించుకుంటూ ఉండాలె అన్నట్టుంది అతగాడి ధోరణి. తను గాలం వేసుకుని కూచున్న "సీటు ఈ ఎఛ్ఛీ తన్నుకుపోయెనే అని అతగాడికి గొంతువరకూ ఉన్నది.

ఆఖరికి ఉక్రోషం పట్టలేక, చెప్పొచ్చావులే మహా' అని రాయప్పతో వాదాలుపొయ్యాడు వెంకటనరసయ్య. నానా రభసా అయింది.

ఒకసారి ఆ విషయమయ్యే రోడ్డుమీద ఎవరితోనో మాటకిమాట పెరిగి సంగుడూ మూగితే బీటు జవానువచ్చి విడదీశాడు.

ఇరుగూ పొరుగూ ఎరిగున్న ఒకరిద్దరు పెద్ద మనుషుల దగ్గర ఆ ప్రస్తావన తెచ్చాడు వెంకటనరసయ్య ప్రతివాడూ బోనులో ముద్దాయి సాక్ష్యం వింటున్న జడ్జీ పోజు'లో వినడూ, సానుభూతీ లేదు చుట్టుబంధులూ లేదుసరిగదా పైపెచ్చు సుపీరియర్ గా చుప్పరించి శ్రీరంగనీతులు వల్లించా

పావలాకి అర్ధకి కక్కుర్తిపడే మెకాలు కూడా వెంకటనరసయ్య ఇరుకున పడాడు కదా అని. 'చేసకనిపించేదాకా కొంగ యోగాభ్యాసమ్మీద ఉంటుందిరా అని పక్కవాణ్ణి మోచేత్తో పొడవనూ, హితోక్తులు పలుకనూ సాగించారు.

ఆఖర్న దశరథ రామయ్య గారింటికి వెళ్ళాడు వెంకట నరసయ్య.

దశరథరామయ్య ఆఫీసులో పెద్దగుమాస్తా, పెద్ద మనిషికూడా.

కాశీ తువ్వాలు చుట్టబెట్టుకుని, వొంటికి నూనె పట్టించుకుని, పనిలో పనిగా సైకిలు తుడుచుకుంటున్నాడు దశరథ రామయ్య అయన బట్టతల పనసపొక్కలా మెరుస్తోంది, నెత్తిమీద కొబ్బరినూనె చంపల మీదకి దిగజారుతోంది.

సావకాశంగా అంతా విని, 'అయితే వెంకూ ఇలా ఎంతమంది దగ్గర ఘోషపెట్టావురా ఇంత వరదాకా?" అని అడిగాడు దశరథరామయ్య

వరసగా పేర్లన్నీ చెప్పాడు వెంకటనరసయ్య

"ఇహనెవరి దగ్గరకూ వెళ్ళమాకు తెలిసిందా?"

వెంకట నరసయ్యకి మెళుకువ వచ్చింది.

నేను బుద్ధిమంతుణ్ణి మొర్రో మని వాదించిన కొద్దీ 'కాదూ అన్నఅర్థం పక్కవాటుగా వస్తుంది గదరా? నాగరిక ప్రపంచ మట్లాంటిది మరి!"

హితోక్తులన్నీ విని. ఈ మేనేజరు వీరభద్రుడుకి చెప్పి నా కెందుకు అరిటిగెల పంపించావీ అసలు' అని ఎగిరిపడ్డాడు వెంకట నరసయ్య.

మధ్య దశరథరామయ్య మీద ఏమి సాగుసుగా వుందీ అనుకున్నాడాయన.

'దూడ కుడుచుకుంటేనేగాని ఆవు చేపదు గదరా- అందుకని నీ కేదో కాస్త ముట్టజెప్పించి నీ కళ్ళు తుడవడం అవసరమనుకున్నాడు మేనేజరు- ఒక అరిటిపళ్ళ గెల తగలెయ్యమన్నాడు ఉదారంగా - అదేమో ఊరూ వాడా మోగి కొంప మునిగింది "

అమ్మయ్య! ఈ విశాల ప్రపంచంలో తన నిజాయితీని శంకించని ఆసామీ ఒక్కడు దొరికాడు

గాఢంగా ఊపిరి తీసుకున్నాడు వెంకటనరసయ్య.

"అన్యాయపురంలో అలూమగలకి రంకు కర

---

ఓ ప్రేమికుడు ఒక యువతి ప్రేమను సంపాదించాలని కొన్ని గంటలుగా ఏవేవో చెపుతూ పొగుడూ బోరుగొట్టించుతున్నాడు. ఇంతలో అక్కడికో కుక్క వచ్చింది. "యిది నీ కుక్కేనా? దీనికేమేం నేర్పావ్?" అన్నాడు.

"దీనికి నా కెప్పుడు విసుగుపుడుందో చెప్పకుండానే తెలుసుంది మీరిలాగే మాట్లాడుతుంటే మీ చెయ్యి నోటికి కరుచుకుని గుమ్మందాకా లాక్కుపోయి వదులుంది. యిక లోపలికు ఎప్పుడూ రానియ్యదు" అంది .

అతను పాపం అంతదాకా యెందుకని ముందే లేచిపోయాడు.

---

తారురా అబ్బీ- లంచం పట్టినవాడు ఇరుక్కునే రోజులు పోయినై. పట్టకుండా అసింటా తొలిగిపోతున్న వాడు చక్రబంధంలోనించీ బైట పడటమెట్లాగో సమస్య అయి కూచుంది. నీతీ నిజాయితీ అన్నది చూశావూ... నీకుమల్లేనే దాన్దుంప తెగిరి... మహా స్టబుగా వుంటుందనుకో...అటూ యిటూ చోట్లు పెట్టుకోదు...నాకేమీ అన్న భరోసా మీద. కాని అబద్ధమూ అవినీతీవుంది చూశావూ— అది తనక్కావలసిన రంగు బురఖాలన్నీ వేసుకుని గాని వీధిలోకి రానేరాదు...మొన్న మేనేజరు చేసిన పుల్ల విరుపు ప్రసంగం విన్నావుగా...నలుగుర్లోనూ నిన్ను దుమ్మెత్తిపోస్తూ ఎలా మొహం పెట్టాడో చూడు! ఎనాడయినా ఏరుగుదుమా అని బలే పోజిచ్చాడులే " కొబ్బరిచిప్పలో కొబ్బరినూనెకిరసనాయిలూ కలిపి గుడ్డపేలిక ముంచి, సైకిల్ చక్రం రిమ్ము' మీద నొక్కిపట్టి 'పెడల్' గిర్రున తిప్పాడు దశరథరామయ్య.

'రాలినపువ్వులు కొమ్మల కతుక్కుంటాయిట్రా? పైగా నువ్వేమో నాలిక బుజాన వేసుకుని, కనపడ్డలాంతరు స్తంభంతోగూడా నే నేమీ ఎరగ మొర్రో మనిచెప్పుకొంటో వస్తుంటివి. దానితో తప్పుచుండా వంకర నడకలు నడిచి వుంటావని నిర్థారణయిపోయింది."

"అదా ఇందులో వున్న తవ్వాయి!' అని తల గోక్కున్నాడు వెంకటనరసయ్య. అంతా అయోమయంగా వుంది బి. యెలో ఇలాంటి పాఠాలు తనకి చెప్పలేదు మరి

* * *

పరిగెత్తేవాణ్ణి చూస్తే తరిమేవాడికి లోకువ.

బిల్డింగుల సీటు ఇన్‌స్పెక్షన్ చేస్తానని యస్. పి. నోటీసిచ్చాడు వెంకటనరసయ్యకి.

కొంప మునిగింది. క చేరీ కాగితాలెట్లా వుంటయ్యో అంటే, ఏ రంగు కళ్ళద్దాలు పెట్టుకుని చూస్తే ఆరంగు పోడుతూ కనిపిస్తాయి

యస్. పి తనమీద పట్టించాడు.

ఆ కాగితాలమీద ఆఫీస్ నోట్సు మేనేజరు ఎలా పుటప్ చెయ్యమంటే అలా పుటప్ చేశాడు తను ఇప్పుడు అలా సమర్థించుకోకోతే సాగేనా? ఆ నోట్సులో తికమకలన్నీ తనకే అంటగడతాడేమో యస్. పి. ఇప్పుడు.

ఏమిదారి?

ఆఫీసులో గూడా వెంకటనరసయ్యకి పీకలమీద కొస్తోందని పుకారు పడింది

మనస్సు వ్యాకులంగా వుండి వెంకటనరసయ్యకి అన్నహితవు క్షీణించింది నిద్రపట్టలేదు సరిగ్గా మూడురోజులు సెలవుపెట్టి ముడిచిపెట్టుకున్నాడు.

ఈ కుదుపుకి అతలా కుతలమయిపోయి తనని ఇంకో సీటుకి బదలాయించమని విజ్ఞప్తులు సాగించాడు వెంకటనరసయ్య.

మేనేజరుకి బంగారు పట్టుపుంది కుంటి గాడిదకి కాలు జారిందే సాకు! చతికిలబడిపోతుంది. లేవనెత్తి కాస ఉషారివ్వాలి ఏ రాయప్పలాంటి వాడో ఆ సీట్లోకి రావడం జరిగిందా తన ఆట కట్టు!

"నీ యిల్లు బంగారంగాను, ఉద్యోగమన్న తరవాత లుకలుకలు రాకుండా ఉంటాయిటయ్యో? ముక్కు ఉండేవరకూ పడిశం పట్టదూ, నిదానం ప్రధానం...కాలు నిలదొక్కుకోవాలి మిస్టర్" అని వీపు చరిచాడు వెంకటనరసయ్యకి.

'ఇకపోతే ఇప్పుడుగాని నిన్ను తొలిగిస్తినా నీ మీద రేగిన పుకార్లన్నీ ఖాయమై ఊరుకుంటై."

బోధపరిచాడు వోపిగ్గా.

అది నిజమేననిపించింది వెంకటనరసయ్యకి. ముళ్ళీ ఎటునించి దెబ్బతీస్తున్నాడో

కాని ఇప్పుడు తన సీటు తణిఖీ చెయ్యబోతున్నాడు. యస్. పి. ఈ ఆపత్తు గడిచేదెట్లా?

నరసయ్యా నేనున్నానుగా ... తణిఖీదాకా రానిస్తానూ? ఏజన్సీటూర్' కాగితాలు బబ్బున్నాయి...అవి ఎక్కలాగి రేపీపాటికి దొరవి క్యాంపు కి పట్టించనూ?"

మేనేజరు అంతటి వాడేను

విసురుగ్గా ఇంట్లో అడుగు పెడుతోనే అన్నపూర్ణమ్మ మీద విరుచుకు పడ్డాడు వెంకటనర

సయ్య

గృహస్తు అన్నవాడికి ఇల్లు ఒక దాకిరేవు లాంటిది. బైట పట్టించుకున్న చికాకులకీ దెబ్బ తిన్న అహంకారాలకీ నెగిరాని పౌరుషాలకీ, గురి అయిన వత్తిడులకీ, తేలిపోయిన దౌర్బల్యాలకీ ఇంట్లో దాకిబండకింద కట్టుకున్న పెళ్ళామో ఎరగని కుర్రకుంకో దొర్లో బర్రెగొడ్డో అక్కరకొస్తుంది

బాబిగాడున్నాడేమో నాలుగు ఉతుకులు ఉతుకుదామనుకున్నాడు. వాడు స్కూలికి పొయ్యాడు.

ఇంట్లో అంతా సవ్యంగానే వుంది. వంట టయిముకి ముగించి చక్కా వూరుకుంది అన్నపూర్ణ. ఎగిరిపడటానికి వంకదొరకలేదు వెంకటనరసయ్యకి అమట్నే కోపం మరీ ఎక్కువై పోయింది

దానితో, 'అసలా వళ్ళగెల నిన్నెవరు తీసుకోమన్నారూ ?" అని రెచ్చిపొయ్యాడు వెంకట నరసయ్య. అరిటిపళ్ళగెల మాటి మాటికీ కెలక వేస్తోంది లోపల.

'మీరు వంపారని చెప్పాడండీ ఆ మాయ చచ్చినాడు - చవగా వచ్చిందేమో మీరు కొని వంపారనుకున్నా - లేకపోతే ఓ వట్టాన తీసుకుందునా ? ఏ నాడయినా ఎరుగుదుం గనకనా వప్పయిలూ చట్టుబండలూను ఇప్పుడయితే ఈ గెల విష్ణు రథ్యాలా ఇంటోకొచ్చి పడిందని తెలిసింది గాని ..' నెత్తీ నోరూ బాదుకున్నదామె.

'నువ్వే - నువ్వే ... దీనికంతకీ మూలం... చక్కెరకేళీలు గదా ... దిగమ్రింగుదామనీ ..." చిమ్మెట్టులా ఎగిరెగిరి వడ్డాడు వెంకటనరసయ్య.

రోజూ ఇదే వరస.

నోరు మూసుకుంటే 'నోరు తెరు ... నల్లరాయిలా మాట్లాడవేం ? నోట్లో కరక్కాయ పెట్టుకున్నావా ?" అని కవిస్తున్నాడు.

సమాధాన మిచ్చిందా. "నీకూ నోరొస్తోందేవ్ ...కొవ్వెక్కి...కండ బలిసీ ... నోరు మూస్తావా ముయ్యవా ?" అని గదమాయిస్తున్నాడు

"ఇప్పుడే గదండీ నోరు తెరవమన్నారూ" అని ఏక్కాబోతోంది లోపలికి.

అక్కడికీ —

'మీరు గాభరాపడకండి ... ఉద్యోగం పోతే పోనీ...వచ్చిపోంలెండి ..మట్టిమోసుకుని బ్రతుకుదాం" అన్నది అనునయంగా.

వెంకటనర్సయ్యకి బి. యె. లో మట్టి మోసుకునే ప్రక్రియ అంతగా చెప్పినట్లు గుర్తులేదు మిడుతూ మిడుతూ చూచా డామెవంక.

చవకబారు వేదాంతం బలిసిం దామెకి ఈ మధ్య నీతులు వల్లించే వాళ్ళందర్నీ నమలకుండా మ్రింగెయ్యా లన్నంత కోపంగా వుంది వెంకనరసయ్యకి.

నొసలు చిట్లించాడు. కళ్ళెర్ర జేశాడు.

అతని కిష్టమయిన కాకరకాయివేపుడు వడ్డించి ... 'మీరేం చలించకండి మీ ధర్మమే మిమ్మల్ని రక్షిస్తుంది' అని సాగదీసిం దామె అంతటితో ఊరుకోక

దానితో నిప్పులో నూనెచుక్క పడినట్టు చిమచిమ లాడింది వెంకట నరసయ్యకి

ఎంగిలి చెయ్యి దాపి, పెద్ద గొంతుక పెట్టి —

'ఓసి చెవల నాగమ్మా-ధర్మదేవత మనకోసం వరాలు చేతబుచ్చుకుని సింహాసనమ్మీద కూచునదనుకున్నావా ఏం ? ..దాని కాళ్ళు విరగ్గొట్టి ధర్మానుపత్రిలో వేసిరిగదే " అని పెద్దపెద్ద అన్నం ముద్దలు...వట్టి అన్నం ముద్దలు ..ఆబగా నోట్లో కుక్కుకున్నాడు వెంకటనరసయ్య. బీరకాయపప్పు కలుపుకోవడం మర్చిపోయినట్టా ?

ఏమీ...ఈయన ధర్మానుపత్తిరసీ...సింహాసనమసీ జ్వరప్రేలాపనలు సాగిస్తున్నారు. మతిగాని చెలించలేదుగదా ? ఈ దిక్కుమాలిన ఆఫీసు గొడవలో...అనుకుంది అన్నపూర్ణమ్మ. పెనిమిటి సైకిలెక్కి ఆఘమేఘాలమీద ఆఫీసుకు వెడుతుంటే వీధి మలుపు తిరిగేదాకా, అలవోకగా, అలా చూస్తోనే గుమ్మంవార నిలబడిపోయిందామె.

రాత్రి వంట గబగబా ముగించి పై వీధిలో దశరథరామయ్య గారింటికి వెళ్ళింది అన్నపూర్ణమ్మ.

దశరథరామయ్య భార్య రాజేశ్వరమ్మకి ఆమెకి దోస్తీ. అక్కయ్యా', అని పిలుస్తుందామెని అన్నపూర్ణమ్మ. కష్టమొచ్చినా సుఖమొచ్చినా, మంచిగాని సెబ్బరగాని. ఆమె చెవిని వెయ్యకుండా ఈవిడకి రోజు గడవదు.

పరిస్థితి వివరించి. 'రోజూ జాతరయిపోతోందంటే నమ్మ. చూడబోతే ఉద్యోగానికి ఎసరు తెచ్చుకునేలావున్నారు' అనిచెప్పి చక్కావచ్చింది.

దశరథరామయ్య దగరనించీ కబురొచ్చింది. వెంకటనరసయ్య రాత్రి భోంచేసి వెళ్ళాడు

వెళ్ళగానే శుభవార్త చెప్పాడు దశరథరామయ్య.

'దొర బిల్డింగుల సీటు' తణిఖీ విరమించుకున్నాడు "

"ఎంచేతటా ?"

మొన్న నేను దగ్గర్నే వున్నాను బంగళాలో... నమ్మదగినవాడు మరి లేడన్నాడు దొరగారికొచ్చిన సమాచారమంతా ఏదో కిట్టనివాళ్ళు అల్లిన వ్యూహం పొమ్మన్నాడు. ఊదరగొట్టేశాడనుకో... మెట్టుకి మేనేజరు రక్షించాడుపో నిన్ను "

ఆఫీసులోనూ అదేమాట పుట్టింది- "మేనేజరు మూలాన బ్రతికి పొయ్యావురా' అని.

వెంకటనర్సయ్యకి వల్లమాలిన పౌరుషం రేగింది.

"మేనేజరా ? నన్ను రక్షించాడా ? నన్ను... ఆయన రక్షించాల్సి వచ్చిందా ? నన్ను ... జీతంరాళ్ళ మినహా చిల్లిగవ్వ ఎరగని నన్ను... చిల్లిగవ్వ - అన్నంమానేసి గడ్డితింటున్న ఈ 'మేనేజరు' పూనకమొచ్చినట్లు ఊగిపొయ్యాడు వెంకటనరసయ్య.

"ఒరేయ్ - ఎవరేనా వింటారు ఊరుకోరా నాయనా. మేనేజరికెవరైనా మోసినా మొయ్యొచ్చు- నేరక ఆ ప్రస్తావన తెచ్చాం' అని నోరు మూసుకున్నారు గుమాస్తాలు.

అయితే బిల్డింగులసీటు' తనకి తప్పదన్నమాట! వెంకటనరసయ్య కంపనబడ్డ కాకిలా విలవిల్లాడాడు

ఈ మేనేజరు కిదేమి పోగాలమూ ? గసికీటగావుంటే తను గోక్కోవాలి. నా వేలు ఎరువిమ్మంటాడేమిటి ? అనుకున్నాడు కాస్సేపు.

ఈ సీటు' నించీ తప్పించుకోవడమెలాగా అని పట్టుకుంది వెంకటనరసయ్యకి

'నువ్వు వట్టి పిరికి వెధవ్విరా... ఇల్లు గడకగ చెయ్యడం మెరుగుదువంతే" అన్నాడు దశరథ రామయ్య.

"నేనా...నేనా ? అవున్లే తేపకి బల్లకింద చెయ్యి పెట్టనుగా".

'అని గప్పాలు పోకురా .. వెధవన్న ... గడ్డి తినవు...గొప్పమాటే... గడ్డితినే గొడ్డుకి గాటిలో




మేనేజరు నిన్ను గురించి ఎంత చక్కగా చెప్పాడనుకొన్నావు దొరకి ఆఫీసులో నిన్నుమించి నించీ వరకలందిస్తున్నావా లేదా ? నీ యంత మెతక మరెవడైనా దొరికాడా మేనేజరికి ? అందు

కనే పిస్తూ ఎట్టుకున్నాడు. ఆయన తప్పేముంది ! ఆ సీటు పొందలేక పోయాను కాబట్టి . ." చప్పున ఆగాడు దశరథరామయ్య. ఆగి వెంకటనరసయ్య చెవిలో మంత్రం ఊదాడు. అప్పట్నుంచి—

'ఓ తప్పకుండా చేస్తాను. తలగొట్టి మొలేస్తాడా !. .చూదువుగాని తడాఖా" అని పెద్దపెద్ద అంగలు వేసుకొంటూ వెళ్ళిపోయాడు వెంకట నరసయ్య.

"అదదీ - మగసిరి అంటే అలా వుండాలి" అని తల పంకించాడు దశరథరామయ్య.

* * *

సంవత్సరాంతం కావస్తోంది. పోలీసు బిల్డింగులకి కావలసిన మరమ్మత్తులన్నీ బేరీజు వేసుకుని కంట్రాక్టర్ల దగ్గర్నుంచీ 'ఎస్టిమేట్లు తెప్పించి' చెకింగ్ ప్రారంభించాడు వెంకటనర్సయ్య.

షెడ్యూల్డ్ రేట్లకి ఏ మాత్రం ఎచ్చుగా కొట్టి పారెయ్యటా అనవసరమైన అయిటములు' తొలగించి, 'ఎస్టిమేట్లు' తిప్పగొట్టి తిరిగి వ్రాయిం చటం సాగించాడు.

శ్రీకానికిమల్లే ప్రతి కాగితమూ మేనేజరుగారి దగ్గరికి బుజమ్మీద వేసుకొని తీసికెళ్ళటమూ, "ఏమని వ్రాయమంటారు సార్' అని గూడలెత్తి వినయాన్ని ప్రకటించటమూ మానేశాడు.

రూల్స్ 'న్నాయి. రూల్సు పుస్తకాలున్నాయి. తీక్షణంగా చదివాడు మేనేజర్నడిగేదేమిటి ?

మేనేజరు వెంకటనర్సయ్యని "అంకెలు కొట్టేస్తున్నావేమిటి ?" అని నిగ్గదీశాడు.

. .రూల్సున్నాయిగ స్సార్"అని పెడసరంగా సమాధాన మిచ్చాడు వెంకటనరసయ్య.

' .'రూల్సు నాకూ తెలుసునులేవోయ్." అని తిరాకి చేశాడు మేనేజరు.

'తెలిస్తే నా కొట్టివేతలు సరియైనవి కావని నిర్భయంగా వ్రాసెయ్యండిసార్- 'ఎస్టిమేట్లన్నీ' తమ ద్వారానే గదండీ యస్.ఇ. వెళ్ళేది"- సాభిప్రాయంగా నవ్వాడు వెంకటనరసయ్య.

'ఆ—పెద్దాడివైపోయావే ! అని కసుటొపు రగరేని చేత్తో అభినయించారు మేనేజరుగారు.

'తమ దయుండీ" అని చల్లగా జారుకున్నాడు వెంకటనరసయ్య.

కోపాన్ని దిగమ్రింగి, నుదుటంగా ఎదురుదెబ్బ తీసే లక్ష్యాలుగూడా పట్టుబడినయ్యే ఇతనికి ... ఎవరి గురుత్వం చెప్మా ! అనుకుని కాస్సేపు విస్తుపోయాడు మేనేజరు.

మేనేజరు సూటిగా తనక్కావలసింది స్వయంగా స్వయంకృషిద్వారా, రెండుచేతులా దండుకోలేడు. మధ్యన పాపాలకి భైరవుడొక డుండాలి. వాడు తన కసుకూలుడై వుండాలి. దాహం లేనివాడై వుండాలి. వాడిద్వారా గడ్డితినాలి,ఎప్పుడైనా పాపం బద్దలయి కాస్త పగులిచ్చినట్లయినా, ముందు వాడి కొంప మునగాలి. అలాంటి మేధకుణ్ణి ఎన్నుకుని కీలకస్థానంలో అరగాణి స్థాపితంచేసి ఆ తరవాత వాణ్ణి పడి పడికి కాపాడుకొంటూ పోవాలి. ఇది ఆయన శిల్పం. ఈ పథకానికి ఎప్పటి కప్పుడు ఎవడిమీదనో ఒకడిమీద ఆధారపడక తప్పదు. శ్రీకారం ఎదురిచ్చినట్టు పీట వెంబడి వట్టుకుని తిరగాలిసిందే కదా !

మేనేజరుకి జడుపుపుట్టింది. వెంకటనరసయ్యని బిల్డింగుల సీట్లో వేసిన దగ్గరనుంచీ తన పని మూడు పువ్వులూ, ఆరు కాయలుగా వున్నది. కడుపులో చల్ల కదలకుండా కాలక్షేప మయిపోతున్నది.

ఇంతవరకూ కాగితాలమీద పొడి సంతకం మినహా తను వ్రాతమూలకంగా వేలు పెట్టాలిసిన అవసరం లేకుండానే తన పనులు సొసామణిఅయి పోతున్నాయి, వెంకట నరసయ్య పుణ్యమాని.

ఇప్పుడితగాడికి కొమ్ములు మొలిచినై ! మాటలు నేర్పిన కుక్కని వేటకి తీసికెళ్ళి ఉస్కోమంటే ఉస్కోమంటోంది !

ఎస్టిమేట్లు తెగ దిద్దిపారేస్తున్నాడు. ఆ దిద్దుబాట్లు అతి కరెక్టుగా ఉంటున్నాయి ఖర్మ తనని నమ్మి, తనని మంచిజేసుకుని కంట్రాక్టర్లు పంపిన ఎస్టిమేట్లవి. అవన్నీ అస్తవ్యస్తమయితే, వాళ్ళూరుకుంటూరా?

ఈ సీట్లో నన్ను వెయ్యండీ అంటే నన్ను వెయ్యండీ అని ఆఫీసులో ఎంతమంది తన చుట్టూ తిరగలేదు! వాళ్ళందర్నీ కాదని దారిన పొయ్యే తద్దినమూ మా యింటికి రమ్మని పిలిచి పీటవేస్తినే

ఈ అరిటివళ్ళగెలమీద రేగిన గాలి దుమారాన్ని అదుపులోకి తెచ్చేసరికి తల ప్రాణం తోకకి వచ్చింది.

నాకీ సీటు అక్కర్లేదు మొర్రో అన్నప్పుడు తను అంగీకరించినా వదలిపొయ్యేది. ఇలా ఏకు మేకై ఊరుకుంటాడని తెలీకపోయెను!

ఇతన్ని వొదిలించుకునేదెలా ?

పట్టు బలవంతాన సీట్లోనించీ తొలిగిస్తే ఇక గాడు దొరగారి ముందు పడినా పడవచ్చు. 'నిన గాక మొన్న బిల్డింగుల సీటుకి నాయంత యోగ్యత కలవాడు లేడని తమకి సిఫార్సుచేసి ఇవాళ నన్ను కాదంటున్నారండి మేనేజరుగారు... దీని ఆంతర్యం చిత్తగించండి" అన్నట్టు విన్నవించుకున్నాడా- "దీని భావమేమి తిరుమలేశ ?"

అనిపించి, దొరగారి ఊహాపోహలు ఎందాకా పయని స్తవో ! ఎవరు చెప్పగలరు ? పరిస్థితులు చాలా ప్రమాదకరంగా వంకర తిరుగుతున్నట్టు తోచింది మేనేజరుగారికి.

ఈ పేజీలో ఇంకో దూరూ బయవన్నది తీస కు రావడమెట్లా బిల్డింగుల సీట్లో కి ?


వెంకటనరసయ్య బిల్డింగులసీటు కి అంతగా పనికిరాడు అని నన్న నన్నగా మేనేజరు ప్రచారం ప్రారంభించాడు.

లీలగా వెంకటనరసయ్య చెవినిపడింది మేనేజరుగారి మంత్రాంగం.

"నన్ను ఆ సీట్లోనించి ఎలా తీస్తారో చూస్తానుగా! 'ఎస్టిమేట్లు కుదించి కంట్రాక్టర్ల లాభాలు తగ్గించగానే, బిల్డింగుల సీటు కి పనికిరాకుండా పోయాను గావును !" అని మేనేజరుగారికి వినపడేలా గొణుక్కున్నాడు వెంకటనరసయ్య.

మేనేజరు గతుక్కుమన్నాడు.

పిట్ట కూతబట్టింది



(సమాప్తం)

# ప్రథమ భారతస్వాతంత్ర్య సంగ్రామం

(8 వ పేజీ తరువాయి)

చివరకు మాయమయ్యాడు, ఏమయ్యాడో తెలీదు.

ఓ మిత్రుని ద్రోహం వలన తాతియాతోపే బ్రిటిష్‌వారికి చిక్కాడు. తాంతియా సాహసగాథలు ఒళ్ళు పులకరింపజేస్తాయి. నిద్రపోతూన్న తాంతియాను బ్రిటిషువారు అరెస్టు చేయగలిగారు... ఆయన ఉరికంబానికి బలై పోయాడు.

హైద్రాబాద్ సంస్థానంలోకూడా విప్లవ ఛాయలు పొడచూపాయి. మసీదుల్లో ఉద్రేకపూరితమైన ఉపన్యాసాలు యిచ్చారు, బ్రిటిష్‌వారిపై ధర్మ యుద్ధం ప్రారంభించమని గోడలమీద నినాదాలూ, పోస్టర్లూ వెలిశాయి.

ఔరంగాబాద్‌లో సిపాయిలు తిరుగుబాటు చేశారు. హైద్రాబాద్‌లో బ్రిటిష్ రెసిడెన్సీపై దాడి జరిగింది.

ఈ విధంగా దేశమంతటా ఈ మహా విప్లవం జరిగింది. ఎంతోమంది మనదేశ స్వాతంత్ర్యానికై తమ అసువులను అర్పించారు.

ఈ మహా విప్లవంలో, సైనికులు మొదలుకొని సంస్థానాధీశులూ, వారి సైనికాధికారులూ, ప్రజలూ పాల్గొన్నారనేది స్పష్టం.

కేంద్రీకృతమైన నాయకత్వం లేకపోవడమూ, నిర్మాణ రహితంగా, సమన్వయ రహితంగా జరగడమూ, దేశమంతటా ఒకు మ్మడిగా జరగక పోవడమూ, ఆ మహా విప్లవం జయప్రదం కాక పోవడానికి కొన్ని ప్రధానకారణాలుగా చెప్పవచ్చు.

బ్రిటిష్ చరిత్రకారులు ఈ మహా సంగ్రామానికి మసిపూసి, ఏదో చిన్న సైనిక కలహంగా చరిత్రలో సృష్టించాలని చూచినా, బ్రిటిష్ అధికారులు పంపిన రహస్య నివేదికల వల్లనే ఈ సంగ్రామం మనదేశ స్వాతంత్ర్యం కోసం జరిగిన మహా సంగ్రామ మని బోధపడుతుంది.

అటువంటి పవిత్రమైన మహా విప్లవాన్ని స్మరించడం ఆ విప్లవంలో పాల్గొని ప్రాణాలను అర్పించిన వీర యోధులకు మన శ్రద్ధాంజలి ఘటించడం మన విధ్యుక్త ధర్మం. ★